http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 3 ఏప్రిల్ 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## వక్ఫ్ ప్రాపర్టీల నుంచి 12,000 కోట్ల ఆదాయం రావాలి

- కానీ 163 కోట్లేనా?
- వక్ఫ్ అంశాన్ని మతపరమైన కోణంలో కాకుండా, ప్రాపర్టీ కోణంలో చూస్తున్నట్లు వెల్లడి
- రైల్వేలు, రక్షణ రంగం తర్వాత దేశంలో అత్యధిక భూములు ఉన్నది వక్ఫ్ బోర్డు వద్దే
- అతిపెద్ద సంఖ్యలో భూములు ఉన్నా.. గడిచిన 70 ఏళ్ల నుంచి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలకు ఆ భూముల నుంచి లబ్ధి అందకుండా చేశారు
- అంత భారీగా ఉన్న ప్రాపర్టీల నుంచి తక్కువ స్థాయిలో ఆదాయం వస్తోంది

# బీసీలు ధర్మయుద్ధం ప్రకటించాలి

- బీసీ రిజర్వేషన్లపై కేంద్రం దిగిరావాలి, లేకుంటే..: రేవంత్‌రెడ్డి
- బీజేపీ ఆలోచనా విధానం.. బీసీలకు వ్యతిరేకం
- ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలి
- దేశ రాజకీయాలకు తెలంగాణ ఓ వెలుగు. రాహుల్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.
- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలన్నది కాంగ్రెస్ పార్టీ విధానం
- అందుకే కేంద్రం కుట్రపూరితంగా జనగణన కూడా చేయడం లేదు.



న్యూఢిల్లీ

తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఆమోదిస్తే.. గుజరాత్‌కు వచ్చిన నష్టమేంటని ప్రధాని మోదీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ ఆలోచనా విధానం.. బీసీలకు వ్యతిరేకమన్న ఆయన.. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జంతర్ మంతర్‌లో జరిగిన బీసీ సంఘాల పోరు గర్జనలో పాల్గొని ఆయన ప్రసంగించారు. బీసీల లెక్క తేలకుండా రిజర్వేషన్లు ఇవ్వలేమని కోర్టులు చెబుతున్నాయి. లెక్కలు పక్కగా తీస్తేనే బడుగులకు న్యాయం జరుగుతుంది. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారు. అందరి కష్టసుఖాలు తెలుసుకున్నారు. అందుకే అధికారంలోకి వస్తే కులగణన చేయిస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. జనగణనతోనే కులగణన చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలన్నది కాంగ్రెస్ పార్టీ విధానం. అందుకే కేంద్రం కుట్రపూరితంగా - మిగతా3లో



## మళ్లీ టాప్ ప్లేస్ ఎలాన్ మస్క్‌దే

- రెండో స్థానంలో ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్
- మూడో స్థానంలో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్
- 18వ స్థానంలో అదానీ, అంబానీలు
- ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా.. విడుదల



## షిప్‌లో 2,500 కిలోల డ్రగ్స్

- భారత నౌకాదళం స్వాధీనం
- అనుమానాస్పద నౌకలను తనిఖీ
- భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కాష్ యుద్ధ నౌక ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర
- ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌తో సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్

## ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు

- హెచ్‌సీయూ భూముల్లో చెట్లు కొట్టివేయొద్దని
- టీజీఐఐసీ)కి బదిలీ చేసి, చదును చేయడాన్ని వెంటనే ఆపాలని హైకోర్టులో పిల్ దాఖలు
- కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ కీలక ఆదేశాలు జారీ
- కంచ గచ్చిబౌలి భూములపై నిజనిర్ధారణ నివేదిక పంపాలి




హైదరాబాద్

తెలంగాణ హైకోర్టులో కంచ గచ్చిబౌలి భూములపై విచారణ వాయిదా పడింది. రేపు మధ్యాహ్నం 2:15కి వాయిదా వేసింది. రేపటి వరకు హెచ్‌సీయూ భూముల్లో చెట్లు కొట్టివేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలు అటవీ భూములను తెలంగాణ ఇండ్రస్టియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఐఐసీ)కి బదిలీ చేసి, చదును చేయడాన్ని వెంటనే ఆపాలని హైకోర్టులో హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ కె.బాబురావు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. 'సర్వే నంబర్ 25లోని కంచ గచ్చిబౌలి - మిగతా3లో



## బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై కేసీఆర్ సన్నాహక సమావేశం!

- ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు హాజరు
- ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం
- మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలి
- మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చూసుకోవాలి



## హైదరాబాద్‌లో బర్డ్‌ఫ్లూ కలకలం

- నాలుగురోజుల క్రితం మండలంలోని ఓ పౌల్ట్రీ ఫామ్‌లో వేల కోళ్లు మృత్యువాత
- అప్రమత్తమైన వైద్య శాఖ అధికారులు కోళ్ల రక్త నమూనాలను సేకరించారు.
- బర్డ్ ఫ్లూ వల్లే ఆ కోళ్లు మృత్యువాత పడినట్లు నిర్ధారించారు
- కోడి గుడ్లు కూడా ఎవరికీ అమ్మొద్దు అని పౌల్ట్రీ యజమానులకు ఆదేశాలు జారీ

# సీఎం రేవంత్ వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం

- మేం అన్నీ ఆలోచించే కోర్టు ధిక్కార నోటీసులు ఇస్తున్నాం
- అంతమాత్రాన మాకు అధికారాలు లేవని కాదు
- అసెంబ్లీలో నాయకులు చేసే ప్రకటనలకు ఒక విలువ ఉంటుంది
- అసెంబ్లీలో మాట్లాడే అంశాలను కోర్టులు కూడా తీసుకుంటాయి



న్యూఢిల్లీ

ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత కేసు విచారణ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీలు మారినా ఉప ఎన్నికలు రావు అని రేవంత్ చేసిన వ్యాఖ్యలను బుధవారం విచారణలో ప్రత్యేకంగా ప్రస్తావించిన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలే చేసింది. పవిత్రమైన చట్టసభలో ఈ వ్యాఖ్యలు చేయడం... రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌ను సీఎం హోదాలో ఉన్న వ్యక్తి అపహాస్యం చేయడం కిందకే వస్తుంది. ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి చేయకుండా సీఎంకు హితవు చెప్పండి. ఎట్టిపరిస్థితుల్లో ఈ తరహా వ్యాఖ్యలను ఉపేక్షించబోం. అవసరమైతే కోర్టు ధిక్కారంగా భావించాల్సి వస్తుంది" అని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఉద్దేశించి జస్టిస్ గవాయ్ అన్నారు. మేం అన్నీ ఆలోచించే కోర్టు - మిగతా3లో



## కాళ్ల బేరానికి మావోయిస్టులు

- కేంద్రానికి మావోయిస్టుల ప్రతిపాదన
- గత 100 రోజుల్లో వివిధ ఎన్‌కౌంటర్‌లలో 120 మందికి పైగా మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి
- కేంద్ర, పలు రాష్ట్ర ప్రభుత్వాల ముందు మావోయిస్టులు శాంతి చర్చల ప్రతిపాదన
- శాంతి చర్చల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూల వాతావరణం కల్పించాలి
- అప్పుడు మేం వెంటనే కాల్పుల విరమణ పాటిస్తాం"

# వక్ఫ్ ప్రాపర్టీల నుంచి 12,000 కోట్ల ఆదాయం రావాలి

**న్యూఢిల్లీ:** వక్ఫ్ సవరణ బిల్లు 2025ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు దీనిపై ప్రసంగించారు. వక్ఫ్ అంశాన్ని మతపరమైన కోణంలో కాకుండా, ప్రాపర్టీ కోణంలో చూస్తున్నట్లు వెల్లడించారు. రైల్వేలు, రక్షణ రంగం తర్వాత దేశంలో అత్యధిక భూములు ఉన్నది వక్ఫ్ బోర్డు వద్దే అని మంత్రి చెప్పారు. అతిపెద్ద సంఖ్యలో భూములు ఉన్నా.. గడిచిన 70 ఏళ్ల నుంచి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలకు ఆ భూముల నుంచి లబ్ధి అందకుండా చేశారని ఆయన ఆరోపించారు. వక్ఫ్ ప్రాపర్టీలను సాధారణ, పేద, అణగారిన ముస్లింల సంక్షేమం, లబ్ధి కోసం ఎందుకు వాడలేదని ఆయన ప్రశ్నించారు. సాధారణ ముస్లింల సంక్షేమం కోసం వక్ఫ్ ప్రాపర్టీలను వాడాల్సిన సందర్భం వచ్చిందన్నారు. 2004 లెక్కల ప్రకారం. దేశంలో 4.9 లక్షల వక్ఫ్ ప్రాపర్టీలు ఉన్నాయన్నారు. వాటి నుంచి వస్తున్న ఆదాయం 163 కోట్లుగా పేర్కొన్నారు. అయితే 2013లో వచ్చిన సవరణ తర్వాత ఆ ప్రాపర్టీల ఆదాయం 3 కోట్లు పెరిగిందన్నారు. అంటే వక్ఫ్ ఆదాయం 166 కోట్లకు చేరిందన్నారు.

అంత భారీగా ఉన్న ప్రాపర్టీల నుంచి తక్కువ స్థాయిలో ఆదాయం వస్తోందని, ఆ ప్రాపర్టీల నుంచి కనీసం 12 వేల కోట్ల ఆదాయం రావాలని మంత్రి రిజిజు పేర్కొన్నారు. వక్ఫ్ ప్రాపర్టీలను పేద ముస్లింల కోసం వినియోగించాలన్నారు. వక్ఫ్ బిల్లును ఆ లక్ష్యం కోసం సిద్ధం చేసినట్లు మంత్రి చెప్పారు. ఎవరి ప్రాపర్టీని లాక్కోవడం లేదన్నారు. 2019లో పౌరసత్వ సవరణ బిల్లును తెచ్చినప్పుడు విపక్షాలు గగ్గోలు పెట్టాయని, కానీ ఒక్క ముస్లిం కూడా తమ హక్కుల్ని కోల్పోలేదన్నారు. ముస్లింలను తప్పుదోవ పట్టించిన విపక్షాలు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. వక్ఫ్ బిల్లును ఇక నుంచి యునిఫైడ్ వక్ఫ్ మేనేజ్మెంట్ ఎంపవర్మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవలప్మెంట్ బిల్లుగా పిలవనున్నట్లు మంత్రి రిజిజు తెలిపారు. దేశంలో ప్రస్తుతం 8.72 లక్షల వక్ఫ్ ప్రాపర్టీలు ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఆ ప్రాపర్టీలను సక్రమంగా వినియోగిస్తే ముస్లింలే కాదు, దేశ పరిస్థితే మారేదన్నారు. మరో ఏడాదిలో కొత్త వక్ఫ్ బిల్లుతో భారీ మార్పు రానున్నట్లు చెప్పారు. అందుకే పేద ముస్లింలు వక్ఫ్ బిల్లును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారని మంత్రి వెల్లడించారు. వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింలకు ఎలాంటి నష్టం జరగదని.. మసీదుల నిర్వహణపై ఈ చట్టం ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపదని చెప్పారు. మత విశ్వాసాల విషయంలో ఎలాంటి జోక్యం ఉండదని విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని కేంద్రమంత్రి రిజిజు అన్నారు. వక్ఫ్ పాలకవర్గాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, మహిళలకు ప్రాతినిధ్యం తీసుకొచ్చేలా కొత్త బిల్లును తీసుకొచ్చామని తెలిపారు. 1995 నాటి వక్ఫ్ చట్టంలో సుమారు 40 సవరణలు చేశామన్నారు.గతేడాది ఆగస్టులోనే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. విపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో జాయింట్ పార్లమెంటరీ కమిటీ ? జేపీసీ కి బిల్లును పంపింది. కమిటీ కొన్ని ప్రతిపాదనలతో బిల్లును ఆమోదించింది. కొత్త వక్ఫ్ బిల్లును తాజాగా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అక్కడ ఆమోదం పొందితే.. వెంటనే రాజ్యసభలో ఇంట్రడ్యూస్ చేయనున్నారు. ఎన్డీయేకు సంఖ్యాబలం ఉండటంతో.. వక్ఫ్ బిల్లుకు దాదాపుగా పార్లమెంట్ ఆమోదం లభించినట్టేనని చెబుతున్నారు.



పార్లమెంట్ చరిత్రలో ఇదే తొలిసారి..

వక్ఫ్ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన తర్వాత పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. దేశ పార్లమెంట్ చరిత్రలో ఇప్పటివరకు ఉభయ సభల సంయుక్త కమిటీలో వక్ఫ్ సవరణ బిల్లుపై జరిగినంగత చర్చ ఎన్నడూ జరగలేదు. జాయింట్ పార్లమెంట్ కమిటీ (ఉమ్మడి కమిటీ) సభ్యులందరికీ ఈ సందర్భంగా నా కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుకుంటున్నాను. ఇప్పటివరకు అన్ని మతాలు, సామాజిక వర్గాల వారు మొత్తం 284 ప్రతినిధులు తమ అభిప్రాయాలను, సూచనలను కమిటీకి సమర్పించారు. 25 రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు సైతం తమ అభిప్రాయాలను సమర్పించాయి" అన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. "...జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపక్షం పట్టుబట్టింది. కానీ మాకు కాంగ్రెస్ లాంటి కమిటీ లేదు. మాకు ప్రజాస్వామ్య కమిటీ మాత్రమే ఉంది, అది మేధోమథనం చేసి నిర్ణయం తీసుకుంటుంది. 'కాంగ్రెస్ కే జమానే మే కమిటీ హోతీ థి జో తప్పా లగతీ థి'. మా కమిటీ చర్చల ఆధారంగా చర్చిస్తుంది, మార్పులు చేర్పులు చేస్తుంది. మార్పులను అంగీకరించకపోతే, ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ ప్రయోజనం ఏమిటి?" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.వక్ఫ్ బిల్లుపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కేంద్రం మండిపడుతోంది. బీజేపీ హైకమాండ్ తమ ఎంపీలకు విప్ జారీ చేసింది. లోక్‌సభకు విధిగా హాజరు కావాలని విప్‌లో పేర్కొన్నారు. ఈ బిల్లును ఎన్డీఏ పక్షాల నుంచి సంపూర్ణ మద్దతు లభించినట్టు కేంద్రం వెల్లడించింది. జేడీయూ , టీడీపీ సూచనలను బిల్లులో పొందుపర్చినట్టు కేంద్రం స్పష్టం చేసింది. కాంగ్రెస్ కూడా తమ ఎంపీలకు విప్ జారీ చేసింది. నేడు సభకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. బిల్లుపై మాట్లాడేందుకు ఎన్డీఏ కూటమికి 4 గంటల 40 నిముషాల సమయాన్ని కేటాయించారు. బీజేపీకి 4 గంటల సమయాన్ని కేటాయించారు.రాజ్యసభలో గురువారం వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెడుతామని చెప్పారు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు. లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టడం, ఆమోదించడం ఒకే రోజు జరిగిపోతుందని స్పష్టం చేశారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుతో వక్ఫ్ ఆస్తులను లాక్కునే కుట్ర జరుగుతోందని ఆరోపించారు మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ . బిహార్ సీఎం నితీష్, ఏపీ సీఎం చంద్రబాబు బిల్లుపై తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇతర మతాలకు లేని నిబంధనలను ముస్లింలకు ఎందుకు తీసుకొస్తున్నారని ప్రశ్నించారు.

# కాళ్ల బేరానికి మావోయిస్టులు

**న్యూఢిల్లీ :** మావోయిస్టులు పిట్టల్లా రాలిపోతున్నారు. దండకారణ్యంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. కనిపిస్తే కాల్చేసుడే. 2026 మార్చి కల్లా దేశంలో మావోయిస్టులే లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శపథం చేశారు. అన్నట్టుగానే.. వారానికో ఎన్‌కౌంటర్. పదుల సంఖ్యలో అన్నలు హతమవుతున్నారు. గడిచిన 3 నెలల కాలంలో 130 మంది మావోలను లేపేశాయి ఆర్మ్‌డ్ ఫోర్సెస్. తుపాకుల గర్జనతో అడవుల్లో మరణమృదంగం మోగుతోంది. జవాన్ల టార్గెట్‌గా ల్యాండ్‌మైన్లు పెడుతున్నా.. బలగాలు ముందే పసిగడుతున్నాయి. అంత పక్కాగా సాగుతోంది కూంబింగ్ ఆపరేషన్. వరుస మరణాలు, ఎదురుదెబ్బలతో మావోయిజం అల్లకల్లోలం అవుతోంది. ఎర్రజెండాలు భయంతో వణికిపోతున్నట్టున్నాయి. అమిత్ షా దెబ్బకు ఉలిక్కిపడుతున్న మావోయిస్టులు.. లేటెస్ట్‌గా శాంతి చర్చలకు సిద్ధం అంటూ ముందుకొచ్చాయి. వందలాది మంది కామ్రేడ్లు నేలకొరిగాక.. ఉద్యమమే తుడిచిపెట్టుకుపోతుంటే.. ఇంతటి క్లిష్ట సమయంలో.. ఇంత ఆలస్యంగా శాంతి వచనాలు పలికితే ప్రయోజనం ఉంటుందా? అందుకు, అమిత్ షా ఒప్పుకుంటారా?శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటన విడుదల చేశారు. మావోయిస్ట్ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేఖ విడుదలైంది. శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని లేఖలో కోరారు. సానుకూలంగా స్పందిస్తే కాల్పులను విరమిస్తామని.. శాంతి చర్చలకు సానుకూల వాతావరణం సృష్టించాలని లేఖలో కోరారు అభయ్.ఆపరేషన్ కగార్ పేరుతో సీఆర్పీఎఫ్, కోబ్రా, ప్రత్యేక బలగాలు కలిసికట్టుగా స్పెషల్ కూంబింగ్ చేస్తు?న్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఆపరేషన్‌ను డైరెక్ట్‌గా డీల్ చేస్తున్నారు. అబూజ్‌మడ్‌లో మావోయిస్టులను ఏరిపారేస్తున్నారు. గత నెలలో ఒకే ఎన్‌కౌంటర్లో 30 మందికి పైగా మావోలు మరణించారు. ఆ తర్వాత మరో 10 మంది హతమయ్యారు. ఇలా ఫిబ్రవరిలో 40 మంది.. జనవరిలో 48 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు చంపేశాయి. గతేడాది ఛత్తీస్‌గడ్, దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్స్‌లో ఏకంగా 235 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఎప్పటికప్పుడు ఈ నెంబర్ పెరుగుతూనే పోతోంది. ఒకప్పుడు 14 రాష్ట్రాల్లో ఉన్న మావో ఉద్యమం.. ప్రస్తుతం ఛత్తీస్‌గడ్‌కు మాత్రమే పరిమితమైంది.కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో టార్గెట్‌గా పోలీస్ బలగాలు అడవుల్ని జల్లెడ పడుతున్నాయి. అయితే, ఎంత గాలిస్తున్నా.. మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ హిడ్మా మాత్రం చిక్కడు దొరకడు టైప్‌లో తప్పించుకుంటూనే ఉన్నాడు. కేంద్ర బలగాలకు చుక్కలు చూపిస్తున్నాడు. అబూజ్‌మడ్‌లో ప్రస్తుతానికి ఫుల్ యాక్టివ్‌గా ఉన్నది హిడ్మా ఒక్కడే. అతని కోసమే పోలీస్ వేట. ఎంతగా వెంటాడినా.. కుక్కలు, డ్రోన్లు, హెలికాప్టర్లతో గాలించినా.. హిడ్మా మాత్రం దొరకట్లే. అతని కోసం ఏకంగా 125 గ్రామాల్లో జల్లెడ పడుతున్నారు. హిడ్మా హతమైతే.. ఇక దండకారణ్యంలో మావోయిజం అంతమైనట్టే. బహుశా అందుకే కాబోలు.. సడెన్‌గా మావోయిస్టులు శాంతి ప్రతిపాదనలో ముందుకొచ్చారు. కాల్పులు ఆపేస్తే.. తాము చర్చలకు వస్తామంటూ డీల్ తీసుకొచ్చారు. ఈ ఎత్తుగడ హిడ్మాను కాపాడుకోవడానికేనా? భద్రతా బలగాలది అప్పర్ హ్యాండ్‌గా ఉన్న ప్రస్తుత తరుణంలో కాల్పుల విరమణకు కేంద్రం ఒప్పుకుంటుందా? అమిత్ షా అంత అమాయకుడా? చూడాలి ఏం జరుగుతుందో. కేంద్రం నో చెబితే మాత్రం.. అమిత్ షా చెప్పినట్టే వచ్చే ఏడాది మార్చి కల్లా మావోయిస్టులు మటాష్.



# డీలిమిటేషన్ సెగ.. ప్రధాని మోదీకి సీఎం స్టాలిన్ లేఖ

నియోజకవర్గాల పునర్విభజన అంశం దక్షిణాది రాష్ట్రాల్లో సెగలు రేపుతోంది. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టవద్దని దక్షిణాది రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు ఇటీవలే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలు పార్టీలు సమావేశం నిర్వహించి తీర్మానం చేశాయి. ఇందుకు సంబంధించిన మెమోను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సమర్పించేందుకు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ సిద్ధమయ్యారు. ఇందుకోసం ప్రధాని మోదీ ని కలిసేందుకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి మార్చి 27వ తేదీన తాను రాసిన లేఖను స్టాలిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై గత నెల 22న తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ నేతృత్వంలో దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావేశమైంది. తమిళనాడు రాజధాని చెన్నైలో తొలి సమావేశం జరిగింది. తెలంగాణ నుంచి బీఆర్ఎస్ పార్టీ తరఫున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎంపీలు, పలువురు ఇతర నాయకులు హాజరయ్యారు. ఎట్టిపరిస్థితుల్లో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనీయొద్దని, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అంగీకరించేది లేదని ఈ సమావేశంలో తీర్మానించారు. రెండో సమావేశంలో హైదరాబా ద్‌లో జరుగుతుందని స్టాలిన్ తెలిపారు.



## రన్యారావుకు భర్త విడాకుల నోటీసులు

**బెంగళూరు :** గోల్డ్ స్మగ్లింగ్ కేసులో జైలులో ఉన్న నటి రన్యా రావుకు మరో షాక్ తగిలింది. ఆమె భర్త జతిన్ హుక్కేరి ఆమె నుంచి విడాకులు కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. వివాహం అయినప్పటి నుండి, రన్యాతో ఏదో ఒక సమస్యను ఎదురవుతోందని, అందువల్ల, అతను విడాకులు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. కొంత కాలంగా రన్యా రావుతో జతిన్ దూరంగా ఉన్నాడు. కాగా, అక్టోబర్ 6, 2024న బెంగళూరులోని బాస్టిన్ రెస్టారెంట్‌లో పెళ్లిళ్ల బ్రోకర్ ద్వారా రన్యా, జతిన్ కలుసుకున్నారు. వీరి నిశ్చితార్థం అక్టోబర్ 23, 2024న జరిగింది.వివాహం నవంబర్ 27, 2024న తాజ్ వెస్ట్ ఎండ్ హోటల్‌లో గ్రాండ్‌గా జరిగింది. తరువాత, ఇద్దరు లావెల్లె రోడ్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో కాపురం పెట్టారు. కానీ, వివాహం జరిగిన ఒక నెలలోనే రన్యా, జతిన్ మధ్య విభేదాలు ఏర్పడ్డాయని తెలుస్తోంది. పెళ్లైన రెండు నెలలకే రన్యా దుబాయ్ వెళ్లింది. రన్యా తరచుగా దుబాయ్‌కు వెళ్తుండటంపై జతిన్ గొడవ పడుతుండేవాడు. ఈ గొడవలు ప్రస్తుతం విడాకుల దశకు కూడా చేరుకున్నాయి. అయితే దుబాయ్ వెళ్లొద్దని జతిన్ ఎంత చెప్పినా రన్యా మాత్రం, తన స్నేహితుడు తరుణ్ తో కలిసి బంగారం అక్రమ రవాణా చేసేదని సమాచారం.తాజాగా రన్యా దుబాయ్ నుంచి గోల్డ్ స్మగ్లింగ్ చేస్తున్న ఆరోపణలతో అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఆమె అరెస్టు తర్వాత, ఆఖీఎ అధికారులు ఆమె భర్త జతిన్ హుక్కేరిని కూడా ప్రశ్నించారు. తనను అరెస్టు చేస్తారేమో అని జతిన్ ముందుగానే హైకోర్టును ఆశ్రయించాడు. రన్యా రావుపై వచ్చిన ఆరోపణలతో జతిన్‌కు ఎలాంటి సంబంధం లేదని జతిన్ తరఫున సీనియర్ న్యాయవాది ప్రభులింగ నవదగి కోర్టుకు వెల్లడించారు. పెళ్లైన నెలలోపే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయని పేర్కొన్నారు. ఈ కేసుతో పాటు, తమ మధ్య నెలకొన్న విభేదాల కారణంగా విడాకులు కావాలని జతిన్ కోరే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## షిప్‌లో 2,500 కిలోల డ్రగ్స్




**న్యూఢిల్లీ:** సముద్ర మార్గాల ద్వారా ఓడల్లో అక్రమంగా జరుగుతున్న డ్రగ్స్ రవాణాపై భారత నౌకాదళం దృష్టిసారించింది. అనుమానాస్పద నౌకలను తనిఖీ చేసింది. ఒక షిప్ నుంచి 2,500 కిలోల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నది. భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ ఐఎన్‌ఎస్ తార్కాష్ యుద్ధ నౌక ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించింది. మార్చి 31న పశ్చిమ హిందూ మహాసముద్రంలో కొన్ని నౌకల అనుమానాస్పద కదలికలపై ఇండియన్ నేవీకి సమాచారం అందింది. కాగా, యుద్ధ నౌక ఐఎన్‌ఎస్ తార్కాష్‌ను రంగంలోకి దించారు. పీ81 సముద్ర నిఘా విమానం, ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌తో సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. అనుమానాస్పద నౌకలను తనిఖీ చేశారు. ఒక షిప్‌ను అడ్డగించారు. తార్కాష్ యుద్ధ నౌకలోని హెలికాప్టర్ ద్వారా మెరైన్ కమాండోలు, స్పెషలిస్ట్ బోర్డింగ్ బృందాలు ఆ షిప్‌లోకి చేరుకున్నాయి. దాని సిబ్బందిని ప్రశ్నించారు. మరోవైపు ఆ షిప్‌లోని కార్గో కంపార్ట్‌మెంట్లను మెరైన్ కమాండోలు చెక్ చేశారు. దీంతో 2,386 కిలోల హాషీష్, 121 కిలోల హెరాయిన్‌తో సహా2,500 కిలోల మత్తు పదార్థాలు లభించాయి. ఈ నేపథ్యంలో ఆ ఓడను ఐఎన్‌ఎస్ తార్కాష్ నియంత్రణలోకి తీసుకువచ్చినట్లు నేవీ అధికారులు తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా, ఇలాంటి ఇతర నౌకల గురించి ఆ షిప్ సిబ్బందిని సమగ్రంగా ప్రశ్నిస్తున్నట్లు వెల్లడించారు.

## మళ్లీ టాప్ ప్లేస్ ఎలాన్ మస్క్‌దే



ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా 2025 విడుదలైంది. ఈ జాబితాలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి తొలిస్థానంలో నిలిచారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో టాప్ ప్లేస్ దక్కించుకున్నారు. గతేడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. మస్క్ తర్వాత ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ బుకర్‌బర్గ్ రెండో స్థానంలో నిలిచారు. ఆయన నికర విలువ 216 బిలియన్ డాలర్లుగా ఉంది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 215 బిలియన్ డాలర్ల నికర విలువతో మూడో స్థానంలో నిలిచారు. ఇక ఈ జాబితాలో యూఎస్ టాప్‌లో ఉంది. ప్రస్తుతం అమెరికాలో 902 మంది సంపన్నులు ఉన్నారు. ఆ తర్వాత చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా.. భారత్ 205 మంది బిలియనీర్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. మరో భారతీయుడు గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు. ఇక ఈసారి 288 మంది కొత్త వ్యక్తులు ఫోర్బ్స్ జాబితాలో చేరారు. వీరిలో పలువురు హాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఉన్నారు.

## హైవేపై రెండు బస్సులు, కారు ప్రమాదం.. పలువురు మృతి



**ముంబై:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. ప్రైవేటు బస్సు, కారు ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురు మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని బుల్దానాలో బుధవారం తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. షీగాన్-కామ్‌గాన్ హైవేపై వేగంగా వెళ్తున్న కారు.. బస్సు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ క్రమంలో ప్రమాదానికి గురైన రెండు వాహనాలను మరో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా మరో 24 మంది తీవ్రంగా గాయపడ్డారు. దీంతో, క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# సీఎం రేవంత్ వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం

-మొదటిపేజీ తరువాయి

ధిక్కార నోటీసులు ఇస్తున్నాం. అంతమాత్రాన మాకు అధికారాలు లేవని కాదు. అసెంబ్లీలో నాయకులు చేసే ప్రకటనలకు ఒక విలువ ఉంటుంది. అసెంబ్లీలో మాట్లాడే అంశాలను కోర్టులు కూడా తీసుకుంటాయి అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

గత బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సీఎం రేవంత్ ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని, పార్టీ మారిన ఎమ్మెల్యేలెవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. "వచ్చే వారమే రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ నేతలు ఊదరగొడుతున్నారు. కానీ.. ఎట్టి పరిస్థితుల్లోనూ రావు. గత బీఆర్ఎస్ హయాంలో ఉన్న రాజ్యాంగమే ఇప్పుడు కూడా ఉంది. స్పీకర్ వ్యవస్థ, చట్టం అవే ఉన్నాయి. ఏవీ మారలేదు. అలాంటప్పుడు అప్పుడు పార్టీలు మారిన నేతల విషయంలో రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని వ్యాఖ్యానించారు.

తెలంగాణ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసు నేడు సుప్రీంకోర్టులో మరోసారి విచారణకు వచ్చింది. ఇదివరకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టి వారి తరఫు లాయర్ల వాదనలు విన్నది. (బుధవారం) నాడు స్పీకర్ తరపున లాయర్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. స్పీకర్ చర్యలు తీసుకోవాలని సైతం ధర్మాసనం ఆదేశించలేదా, ఫిరాయింపుల అంశంపై స్పీకర్ చర్యలు తీసుకోకున్నా తాము చూస్తూ ఉండిపోవాలా అని



సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. అసెంబ్లీ కార్యదర్శి తరపున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించనున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ధర్మాసనం సమయం కేటాయించింది. విచారణలో ప్రతివాదులుగా ఉన్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల తరఫు వాదనలు సుప్రీంకోర్టు ధర్మాసనం విన్నది. 'ఒక రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పులపై మరో రాజ్యాంగ ధర్మాసనం తీర్పులు ఎలా ఇస్తుంది. స్పీకర్ కు రాజ్యాంగం విశేష అవకాశాలు కల్పించింది. వాటిని కోర్టులు హరించకూడదు. స్పీకర్ నిర్ణయం తీసుకున్నాక కోర్టులు దానిపై న్యాయసమీక్ష చేపట్టే అవకాశం ఉంటుంది. కానీ పలానా సమయానికి నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కు కోర్టులు చెప్పడం భావ్యం కాదు. కోర్టులు, ధర్మాసనాలు ఇచ్చే సూచనలు పాటించాలా.. లేదా అనేది విశేష అధికారం స్పీకర్లకు ఉంటుంది' అని ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు.సకాలంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ కు సూచించలేమా అని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేసిన వారం రోజుల్లోనే కోర్టులో పిటిషన్ వేశారని ముకుల్ రోహత్గీ తెలిపారు. స్పీకర్ కు దీనిపై ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వకుండా, ఒక పిటిషన్ తరువాత మరో పిటిషన్ వేస్తూ పోయారని సుప్రీంకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా ఉంటాయని జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. ఇప్పటికే ఏడాది ముగిసింది, మరో నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా కోర్టులు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకూడదా.. ఇలాగే చూస్తూ ఉండిపోవాలా అని ముకుల్ రోహత్గీని ప్రశ్నించారు. పిటిషనర్ల ఇష్టానుసారం అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాలు తీసుకోరని, గత ఏడాది మార్చి 18న పిటిషనర్లు స్పీకర్ కు ఫిర్యాదు చేయగా.. ఈ జనవరి 16న ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారని ముకుల్ రోహత్గీ అన్నారు. ఈ పిటిషన్లపై ఫిర్యాదులు ఇచ్చినా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎందుకు చర్యలు తీసుకోలేదని కోర్టు పలుమార్లు అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తయిందా అంటూ ధర్మాసనం సెటైర్లు వేసింది. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోకుండా, ఎందుకు జాప్యం జరిగిందని స్పీకర్ కు, తెలంగాణ ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు గతంలోనే నోటీసులు ఇచ్చింది.

# హైదరాబాద్‌లో బర్డ్‌ఫ్లూ కలకలం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో బర్డ్‌ఫ్లూ వైరస్ కలకలం రేపుతోంది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ మండలంలో బర్డ్ ఫ్లూ విజృంభిస్తోంది. నాలుగురోజుల క్రితం మండలంలోని ఓ పౌల్ట్రీ ఫామ్‌లో వేల కోళ్లు మృత్యువాత పడ్డాయి. దీంతో అప్రమత్తమైన వైద్య శాఖ అధికారులు కోళ్ల రక్త నమూనాలను సేకరించారు. తాజాగా, ఆ కోళ్ల రక్త నమూనా ఫలితాలు విడుదలయ్యాయి. బర్డ్ ఫ్లూ వల్లే ఆ కోళు ్ల మృత్యువాత పడినట్లు నిర్ధారించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు కోడి గుడ్లు కూడా ఎవరికీ అమ్మొద్దు అని పౌల్ట్రీ యజమానులకు ఆదేశాలు జారీ చేశారు.



**బర్డ్ ఫ్లూ మనుషులకు సోకుతుందా?**

పక్షులకు వచ్చే జలుబు. ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా టైప్ – ఏ వైరస్‌లు వ్యాధి కారకాలు. కోవిడ్%–%19 కారక కరోనా వైరస్‌లో మాదిరిగానే ఈ వైరస్‌లోనూ పలు రకాలు ఉన్నాయి. తక్కువ ప్రభావం చూపేవి కొన్ని.. అధిక ప్రభావం చూపేవి మరికొన్ని. రెండో రకం వైరస్‌లు కోళ్లు ఇతర పక్షులకు తీవ్రస్థాయిలో ప్రాణ నష్టం కలిగిస్తాయి. సాధారణంగా ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా వైరస్‌లను "హెచ్", "ఎన్"రకాలుగా వర్గీకరిస్తారు. సాధారణంగా ఈ వైరస్‌లు మనుషుల్లోకి ప్రవేశించవు కానీ.. కొన్నిసార్లు జలుబు నుంచి తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు కలిగిస్తాయి. ప్రాణాలు కోల్పోవడమూ సంభవమే. కోళ్లు ఇతర పౌల్ట్రీ పక్షుల వ్యర్థాలను ముట్టుకోవడం ద్వారా వ్యాధి మనుషులకు వ్యాపించే అవకాశాలు ఎక్కువ.

**మనుషులకూ సోకుతుందా?**

మనుషులకు బర్డ్ ఫ్లూ సోకే అవకాశాలు అరుదు. కానీ హెచ్5, హెచ్7, హెచ్9 రకాల వైరస్‌లు మాత్రం మనుషుల్లోకి ప్రవేశిస్తాయని ఇప్పటికే రూఢీ అయ్యింది. వైరస్ సోకిన పక్షులను తాకడం, వాటి స్రావాలతో కలుషితమైన ఉపరితలాలను ముట్టుకోవడం ద్వారా మనుషులకూ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. బాగా వండిన కోడిగుడ్లు, చికెన్‌లతో వ్యాధి సోకే అవకాశాలు లేవు.

**ఇతరులకు సోకుతుందా?**

జలుబు లాంటి లక్షణాలే కనిపిస్తాయి. జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, కడుపు నొప్పి, వాంతులు, అతిసారం, గొంతు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొంతమందిలో న్యుమోనియా, శ్వాస సమస్యలు, మరణమూ సంభవించవచ్చు. మనుషుల నుంచి ఇతరులకు బర్డ్‌ఫ్లూ సోకదు.

**ఎలాంటి పక్షులకు సోకుతుంది?**

కోళ్లు, బాతులు, హంసలు, నెమళ్లు, కాకుల వంటి పక్షులపై బర్డ్‌ఫ్లూ ప్రభావం ఉంటుంది. కోళ్లలో అతిసారం, కాలి పంజా ప్రాంతాలు వంకాయ రంగులోకి మారడం, తల, కాళ్లు వాచిపోవడం, వంటివి కనిపిస్తాయి. ముక్కు, ఊపిరితిత్తుల నుంచి వెలువడే ద్రవాల ద్వారా ఈ వ్యాధి పక్షుల్లో వ్యాపిస్తుంది. వ్యాధికి గురైన పక్షుల మలం తగిలినా చాలు. కలుషిత ఆహారం, నీరు ద్వారానూ వ్యాపిస్తుంది.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

బాగా ఉడికించిన తరువాత మాత్రమే చికెన్, గుడ్లు వంటివి తినాలి. ఉడికించని పక్షి మాంసాన్ని ఇతర ఆహార పదార్థాలకు దూరంగా ఉంచడం మేలు. పౌల్ట్రీ రంగంలో పనిచేసే వారు వ్యక్తిగత శుభ్రతను కచ్చితంగా పాటించాలి. కోళ్లఫారమ్‌లలో పనిచేసేటప్పుడు చేతులకు కచ్చితంగా తొడుగులు వేసుకోవడం, తరచూ చేతులు శుభ్రం చేసుకోవడం, ఎన్95 మాస్కులు ధరించడం, పీపీఈ కిట్లు, కళ్లజోళ్లు వాడటం ద్వారా వైరస్ బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చు.

## గురువు చంద్రబాబు బాటలో..
# శిష్యుడు రేవంత్‌రెడ్డి

కేసీఆర్ హరితహారం చేస్తే.. కాంగ్రెస్ హరిత సంహారం చేస్తోందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హెచ్‌సీయూ వ్యవహారంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిపై ఆయన నిప్పులు చెరిగారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న జంతువులు చిత్రహింసలకు గురవుతున్నాయని.. తమ బాధ్యత కాకపోయినా విద్యార్థులు పోరాటం చేస్తున్నారన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే అధికారులతో మాట్లాడి.. పోలీసులను అడ్డుకోవచ్చన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి నాటకం ఆడుతున్నాయని.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు చిత్తశుద్ధి ఉంటే సెంట్రల్ యూనివర్సిటీలోకి రాకుండా పోలీసులను అడ్డుకోవచ్చన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ అధికారిగా వీసీ ఉంటారని.. డ్రోన్ కెమెరాలతో జేసీబీ వీడియోలు తీస్తే ఐదుగురు విద్యార్థులను అరెస్టు చేశారన్నారు.

**హైడ్రా, రంగనాథ్ ఎక్కడా?**

బీజేపీ సహాయంతోనే రేవంత్ రెడ్డి 400 ఎకరాల భూమిని తీసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు ఉంటుందని, పార్కులను, అడవులను ప్రభుత్వం అమ్ముతుందా ? అని ప్రశ్నించారు. సెంట్రల్ యూనివర్సిటీపై రేవంత్ రెడ్డికి హక్కు లేదని.. సెంట్రల్ యూనివర్సిటీలో ఎన్ని ఎకరాలు ఉన్నాయో ఇప్పటి వరకు



తెలియదన్నారు. ఫోర్త్ సిటీలో, ఫ్యూచర్ సిటీలో భూమి ఇచ్చుకోవచ్చు కదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గురువు లాగా అద్భుతమైన ఫోర్త్ సిటీ కడతామని రేవంత్ రెడ్డి అంటున్నారని.. 400 ఎకరాలు ప్రభుత్వానిది అయితే దొంగల్లాగా అర్ధరాత్రి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. 400 ఎకరాల భూముల్లో ప్రభుత్వ పెద్దల చీకటి కోణం ఉందని.. 400 ఎకరాల భూమిపై చీకటి ఒప్పందం ప్రభుత్వం చేసుకుందని ధ్వజమెత్తారు. ఐటీ పార్కులు ఫోర్త్ సిటీలో ఎందుకు కట్టకూడదు..? చాలా ఐటీ పార్కుల్లో స్థలం ఉందని.. గురువు రియల్ ఎస్టేట్ దందా కోసం భూమిని ప్రైవేటు వాళ్లకు కట్టబెట్టారో ఇప్పుడు శిష్యుడు అదే బాటలో నడుస్తున్నారన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో మూడు చెరువులు ఉన్నాయని.. హైడ్రా, రంగనాథ్ ఎక్కడికి వెళ్లారో తెలియడం లేదన్నారు. సేవ్ హెచ్‌సీయూ అనే స్లోగన్‌కు ఐదులక్షల మంది మద్దతు తెలిపారని.. ఐదు లక్షల మంది పేయిడ్ బ్యాచేనా? అంటూ ధ్వజమెత్తారు.

**మారణకాండను ఆపాలి..**

బీఆర్ఎస్, కేటీఆర్‌పై విషం కక్కడం ఎందుకు%ొ%? ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ మద్దతు కోరడం విద్యార్థులు చేసిన తప్పా..? అంటూ నిలదీశారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పోరాటం రాహుల్ గాంధీకి తెలియడం లేదా..? చెల్లింపుల కోసమే రాహుల్ గాంధీ మాట్లాడటం లేదా..? హెచ్‌సీయూలో జరుగుతున్న మారణకాండను ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో తాము కోర్టుల్లో ఫైట్ చేయకుండా తీర్పు వచ్చిందా ? అంటూ ప్రశ్నించారు. కోర్టు తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం ఏం చేస్తోందని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గొప్ప పని ఏంటి..? అని నిలదీశారు. రైతుబంధు పేరు చెప్పి తెచ్చిన రూ.10వేలకోట్ల డబ్బులను కమీషన్లకు వాడుకుంటున్నారని.. మాట్లాడిన వాళ్లంతా గుంట నక్కలేనా..? గుంట నక్కలు అయితే జంతువులు కాదా..? తెలంగాణలో మీ లాంటి గుంట నక్కలు ఉన్నాయన్నారు.

## బీసీలు ధర్మయుద్ధం ప్రకటించాలి

-మొదటిపేజీ తరువాయి



జనగణన కూడా చేయడం లేదు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కులగణన చేయడం లేదు. మండల్ కమిషను కు వ్యతిరేకంగా.. కమండల్ తెచ్చిన చరిత్ర బీజేపీది.

దేశ రాజకీయాలకు తెలంగాణ ఓ వెలుగు. రాహుల్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. తెలంగాణలో 56.36 శాతం అని పక్కాగా తేల్చాం. ఫిబ్రవరి 4వ తేదీన సోషల్ జస్టిస్ డే జరుపుకుంటున్నాం. బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని అసెంబ్లీలో తీర్మానం చేశాం. రిజర్వేషన్ల పెంపు కేంద్ర పరిధిలోని అంశం. అందుకే కేంద్రానికి పంపాం. మేం తెలంగాణలో రిజర్వేషన్లు కావాలని అడుగుతున్నాం. గుజరాత్‌లో ఇవ్వాలని కాదు. తెలంగాణలో రిజర్వేషన్లు ఆమోదిస్తే గుజరాత్‌కు వచ్చిన నష్టమేంటి?. విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు అమలైతేనే బీసీలకు న్యాయం జరుగుతుంది.

**బీసీలు ధర్మయుద్ధం ప్రకటించాలి**

బీసీల రిజర్వేషన్లు పెంచాలనే కోరిక అసంబద్ధమైంది కాదు. అందుకు పలు పార్టీలు కూడా మద్దతు ఈ వేదికపై ప్రకటించాయి. ఎవరేం అనుకున్నా బీసీలకు మేం అడగా నిలబడతాం. మా రాష్ట్రంలో మేం పెంచుకుంటే.. మీకేంటి నష్టం. మేమంతా మద్దతు ఇస్తున్నా మీకు వచ్చిన నష్టమేంటి?. మీ కుర్చీ.. ఎర్రకోటపై జెండా ఎగరేస్తాం అని మేం అనడం లేదు. మాకు మీ ప్రాణాలొద్దు.. 42 శాతం రిజర్వేషన్లు కావాలి. ప్రధాని మోదీ మా గుండె చప్పుడు వినాలి. రిజర్వేషన్లకు అనుమతిస్తే పది లక్షల మందితో మోదీకి సన్మానం చేస్తాం. మాకు అనుమతి ఇవ్వకపోతే దేశమంతా కార్చిలా ఉద్యమిస్తాం.

అధికారం, చట్టం మీ చేతుల్లో ఉందని మాపై ఆధిపత్యం చెలాయించాలని చూడకండి. బలం లేకపోయినా వక్ఫ్ బిల్లు తెచ్చారు...మరి బీసీ బిల్లుకు అభ్యంతరం ఏమిటి?. మేం సయోధ్యకు వచ్చాం. గల్లీలో వినిపించుకోవడం లేదని.. ఢిల్లీలో గళం వినిపించేందుకు వచ్చాం. యుద్ధభేరి మోగించే ముందు ఢిల్లీకి రావాలని వచ్చాం. రిజర్వేషన్ల పెంపునకు ఆమోదం తెలపాలి. ఆమోదించకపోతే ఎర్రకోటపై జెండా ఎగరేస్తాం. చెప్పిన మాట వినకపోతే మా సత్తా చూపిస్తాం. తెలంగాణలో ఉద్యోగాలు ఇవ్వని తండ్రీకొడుకుల ఉద్యోగాలు ఊడగొట్టాం. రిజర్వేషన్లపై దిగి రావాలి.. లేదంటే దిగిపోవాలి. ఎన్నికలు వచ్చినప్పుడు బీసీలు వీళ్ల సంగతి తేల్చాలి అని రేవంత్ పిలుపు ఇచ్చారు. బీసీ రిజర్వేషన్లు బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలనే డిమాండ్‌తో హస్తినలో బీసీ గర్జన జరగ్గా.. దేశవ్యాప్తంగా పలు పార్టీల అధినేతలు, ప్రతినిధులు హాజరై మద్దతు ప్రకటించారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై కేసీఆర్ సన్నాహక సమావేశం..!



భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు సూచించారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చూసుకోవాలని నేతలకు సూచించారు.

సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు




-మొదటిపేజీ తరువాయి

అడవిలో 30-40 జేసీబీలతో సర్కార్ చెట్లను తొలగిస్తోంది. హింసాత్మక అటవీ నిర్మూలనను ఆపాలి'అని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు..ప్రభుత్వం ఆ 400 ఎకరాలను చదును చేస్తున్న నేపథ్యంలో అత్యవసర విచారణ చేపట్టాలని తొలి పిల్ దాఖలు చేసిన వటా ఫౌండేషన్ (ఈఎన్‌పీవో) తరఫు న్యాయవాది ఒమర్ ఫారుక్.. ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం ముందు విజ్ఞప్తి చేశారు. మధ్యంతర అప్లికేషన్ దాఖలు చేశారు. అభ్యర్థనను పరిశీలించిన తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ రేణుక యారా ధర్మాసనంరెండు ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై బుధవారం విచారణ చేపట్టింది. ఇరుణ పక్షాల వాదనలు విన్న కోర్టు కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లు కొట్టివేయొద్దని ప్రభుత్వానికి సూచించింది.

**తెలంగాణ అటవీశాఖకు కేంద్రం ఆదేశాలు**

అదే సమయంలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. కంచ గచ్చిబౌలి భూములపై నిజనిర్ధారణ నివేదిక పంపాలని తెలంగాణ అటవీశాఖ అధికారులకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం కోరింది. కోర్టు తీర్పులకు లోబడే ముందుకు వెళ్లాలని సూచించింది. అటవీ చట్టానికి లోబడి చర్యలు తీసుకోవాలని తెలిపింది. నిజ నిర్ధారణ నివేదికతో పాటు సంబంధిత శాఖ తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది.

## సంపాదకీయం

# ఐఐటిల్లో నియామకాలు తగ్గుతున్నాయా!

భూటాన్, మాల్దీవ్స్ లాంటి సార్క్ దేశాలతో పోల్చితే భారత ప్రభుత్వం విద్యకు కేటాయిస్తున్న బడ్జెట్ చాలా తక్కువగా ఉంటున్నదని ఇటీవల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధ్యయన నివేదిక స్పష్టం చేస్తున్నది. దీనికి తోడుగా గత విద్యా సంవత్సరాలతో పోల్చితే 2023 - 24లో ఐఐటిలో బి టెక్ చేసిన విద్యార్థినీవిద్యార్థుల ప్రాంగణ నియామకాలు 10 శాతం వరకు తగ్గాయనే ఆశ్చర్యకరమైన విషయాన్ని కూడా వెల్లడించడం విశ్మయాన్ని కలిగిస్తున్నది. 2021- 22లో భూటాన్‌లో విద్యకు 7.47 శాతం నిధులు, మాల్దీవుల్లో 4.67 శాతం కేటాయించగా భారత ప్రభుత్వ విద్య కేటాయింపులు 4.12 శాతం మాత్రమే ఉండడం గమనించారు. నూతన విద్య విధానం-2020 అమలు సజావుగా, సత్ఫలితాల దిశగా పయనించడానికి కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందని కూడా సిఫార్సు చేయడం సముచితంగా ఉన్నది. ఐఐఎం ప్రాంగణ నియామకాల్లో మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ ప్రతిష్టాత్మక ఐఐటి, ఐఐఐటి సంస్థల్లో 2021 - 22తో పోల్చితే 2023 - 24లో ప్రాంగణ నియామకాలు 10 శాతం వరకు తగ్గాయని కమిటీ అధ్యయనంలో తేలింది. దేశవ్యాప్త 23 ఐఐటీల్లో ఐఐటి-వారణాసి మినహ (2021-22లో 83.15 శాతం నుంచి 2023-24లో 88.04 శాతానికి పెరగడం గమనించారు) మిగిలిన 22 ఐఐటీల్లో బి టెక్ పూర్తి చేసిన యువత క్యాంపస్ ప్లేస్మెంట్లు తగ్గడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. ఐఐటీ - మద్రాస్‌లో 2021-22లో 85.71 శాతం నుంచి 2023-24లో 73.29 శాతానికి తగ్గడం గమనించారు. అదే విధంగా ఐఐటి-బాంబేలో 96.11 శాతం నుంచి 83.39 శాతానికి, ఐఐటి - కాన్పూర్‌లో 93.63 శాతం నుంచి 82.48 శాతానికి, ఐఐటి-ఢిల్లీలో 87.69 శాతం నుంచి 72.81 శాతానికి, ఐఐటి-గౌహతిలో 89.77 శాతం నుంచి 79.10 శాతానికి, ఐఐటి-రూర్కీలో 98.54 శాతం నుంచి 79.66 శాతానికి, ఐఐటీ - హైదరాబాద్?లో 86.52 శాతం నుంచి 69.33 శాతానికి, ఐఐటి-ధార్వాడ్‌లో 90.20 శాతం నుంచి 65.56 శాతానికి, ఐఐటి-జమ్మూలో 92.08 శాతం నుంచి 70.25 శాతానికి ప్రాంగణ నియామకాలు తగ్గడం గమనించారు. ఐఐటి, ఐఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రాంగణ నియామకాలు తగ్గడానికి యువత ఉన్నత విద్యకు మెగ్గు చూపడం, ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా మారడం, జాబ్ మార్కెట్‌లో వచ్చిన మార్పులు, ఆధునిక నాణ్యమైన బోధనల్లో కొంత అలసత్వం లాంటివి ముఖ్య కారణాలుగా చెప్పబడ్డాయి. అదే విధంగా ఎంఎన్‌సిలు ప్రాంగణ నియామకాల్లో అందించే వార్షిక వేతనాలు లేదా ప్యాకేజీల్లో కోతలు కూడా గమనించబడినవి. ఆధునిక శాస్త్ర సాంకేతిక విద్యాబోధనల్లో సకారాత్మక మార్పులు రావాలని, అధ్యాపకులకు దశల వారీగా ఆధునిక టెక్నాలజీ రంగాల్లో శిక్షణలు ఇవ్వాలని, క్యాంపస్-పరిశ్రమల ధ్య అంతరాలను చెరిపి వేయాలని కూడా స్టాండింగ్ కమిటీ సిఫార్సు చేయడం సముచితంగా ఉన్నది. ఎన్ఐటీల్లో వార్షిక వేతనాల ప్యాకేజీల సగటు కనిష్ఠంగా ?5 లక్షల నుంచి అత్యధికంగా ?15 లక్షల వరకు మాత్రమే అందించడం విచారకరం. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం-2020 అమలుకు సిద్ధంగా లేకపోవటంతో సర్వశిక్ష అభియాన్, పిఎం శ్రీ పథకాలకు దూరంగా ఉన్నాయనే కారణాలతో ఆయా రాష్ట్రాలకు విద్యా నిధుల విడుదలను ఆపి వేయడం జరిగిందని, ఇది మంచి పరిణామం కాదని కూడా కమిటీ అభిప్రాయపడింది. తమిళనాడుకు చెందిన దాదాపు 2,152 ?1,000 కోట్లు, కేరళకు చెందిన 1,000 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ? 860 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదని తేలింది. దేశం గర్వించదగిన అంతర్జాతీయ స్థాయి ఐఐటీల్లో సహితం ప్రాంగణ నియామకాలు తగ్గడం అనే అంశాన్ని తేలికగా తీసుకోకుండా సత్వరమే యువతలో అత్యాధునిక నైపుణ్యాల శిక్షణలు అమలు చేయడం మాత్రమే ఏకైక మార్గమని కమిటీ అభిప్రాయపడుతూ ఐఐటీలకు సూచనలు చేసింది. రానున్న రోజుల్లో ఐఐటీల్లో దాదాపు 100 శాతం వరకు ప్రాంగణ నియామకాలు సుసాధ్యం కావాలని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో పాటు ఐఐటీ యాజమాన్యాలు కూడా వడి వడిగా అడుగులు వేయాలని కోరుకుందాం.


# నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ



ధర్మ ప్రతిష్టాపనే లక్ష్యంగా, కర్తవ్య పరాయణత్వమే ధ్యేయంగా జీవించి ధన్యుడైన వారిలో నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ. అందుకే శివాజీ 'స్వరూపాన్నే ధ్యానించండి, ఆయన ప్రతాపాన్నే అనుష్ఠించండి' అని సమర్ధ రామదాసు వంటి మహనీయులు మన జాతికి ప్రబోధించారు. హిందూ ధ్వజాన్ని మళ్ళీ ఉత్తుంగ శిఖరాలపై ఎగురవేసి, హిందూత్వంలో అమృతాన్ని నింపి ప్రాణప్రతిష్ఠ చేసిన మహనీయుడు శివాజీ. స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మధ్య యుగంలో హిందూ మతధర్మాన్ని పరిరక్షించిన మహెూన్నత వీరుడు శివాజీ. మహారాష్ట్ర ప్రాంతంలో యాదవులు స్థాపించిన హిందూ సామ్రాజ్యం 1307 మార్చి 24తో ఢిల్లీ సుల్తాను ఖిల్జీ ద్వారా నాశనం కాగా, ఆ తర్వాత 350 ఏళ్ల వరకూ మరో హిందూ సామ్రాజ్యమే లేకుండా పోయింది. 1630, ఫిబ్రవరి 19వ తేదీన భావి హైందవ సామ్రాజ్య నిర్మాతయైన శివాజీ జన్మించాడు. దేశభక్తిని ఉగ్గుపాలతోనే రంగరించుకున్న శివాజీ తన తల్లి జిజియాబాయి పెంపకంలో అనేక విషయాలు నేర్చుకున్నాడు. 'రామ రామరాజ్యం వంటి హైందవ సామ్రాజ్యం నిర్మాణం చేయాలనే కోరిక' శివాజీలో బాల్యంలోనే స్థిర పడింది. తల్లి సంరక్షణ, దాదాజీ ఖాండ్‌దేవ్ శిక్షణతో శివాజీ వీరుడిగా అవతరించారు. భారత రామాయణాల విశిష్టత, హిందూ మతం గొప్పదనం తల్లిద్వారా నేర్చుకున్నాడు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం కూడా ఆమె ద్వారా పెంపొందించుకున్నాడు. తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలో యుద్ధ తంత్రంలో నిష్ణాతు డయ్యాడు. సకల విద్యా పారంగతుడైన శివాజీ, మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా వ్యూహారచన చేశాడు. శివాజీ జాగీరులో రాంఝా గ్రామ పటేలు ఒక స్త్రీని బలత్కారం చేయగా, శివాజీ 1645 జనవరి 28న పటేలును బంధించి, కాళ్ళు చేతులు నరికించి శిక్షించాడు. అలా క్రమంగా ప్రజల అభిమాన పాత్రుడైనాడు. అప్పట్లో కాశ్మీరం నుండి కావేరీ వరకు మధ్యనున్న చాందా, గోండువనం వదిలి మిగిలిన దేశమంతా తురుష్కుల అధీనంలో ఉండేది. దేవగిరి, విజయనగరం రాజ్యాలు అస్తమించాక, శివాజీ తన మిత్రులందరితో భవిష్యత్ సామ్రాజ్య నిర్మాణం కోసం దేవాలయం, కొండగుహ, కీకారణ్యం ఇసుకతిన్నెలు వంటి అనేక ప్రాంతాల్లో చర్చోపచర్చలు జరిపేవాడు. మొదట బీజాపూర్ సుల్తాన్ చే నిర్లక్ష్యం కాబడిన 'కాన' లోయలోని 'తోరణ' దుర్గాన్ని జయించి, హిందూ సామ్రాజ్య నిర్మాణానికి తోరణం కట్టాడు. తోరణ దుర్గానికి ఎదురుగా ఉన్న 'మురుంబదేవ' గిరిపై కొత్త కోటను నిర్మించి, "రాజ్ గఢ్" అని పేరు పెట్టాడు. తర్వాత 'కువారి' కోటను వశం చేసుకున్నాడు. ఇవన్నీ పదహారేళ్ళ ముక్కుపచ్చలారని ప్రాయంలో శివాజీ చేసిన గొప్ప పనులు. తర్వాత కొండణా కోటను తన స్వరాజ్యంలో కలుపు కున్నాడు. శివరళ, సుభాను మంగళి దుర్గాలను వశపరు కున్నాడు. 1648 జూలై 25న వజీరు ముస్తాపా, బాజీ ఘోర్పడేలు సైన్యంతో శివాజీ తండ్రి అయిన శహాజీని బంధించారు. శత్రువును శరణు వేడడమా? తండ్రి ప్రాణమా? స్వరాజ్యమా? అనే శివాజీ ప్రశ్నలకు... తల్లి జిజియా బాయి- తన మాంగల్యం కన్నా దేశభక్తి గొప్పదని చెప్పింది. పురంధర కోటలో ఉన్న శివాజీ సైన్యానికి, ఫతేఖాన్ సైన్యానికి భీకర యుద్ధం జరగగా శివాజీకే విజయం దక్కింది. 1648 ఆగస్టు 8న ఫతేఖాన్ ఓటమి పాలయ్యాడు. పురంధర దుర్గంలో ఫతేఖాన్, బెంగుళూరులో ఫరాదఖాన్ ఓటముల పాలు కాగా, బీజాపూర్ లో శివాజీ తండ్రి శహాజీ 1649 మే 16న బంధ విముక్తు డైనాడు. 1654 మే 23న బీజాపూర్ సుల్తాన్ మహారాజ్ పంత్ మరణించగా, ఆయన నలుగురు కుమారుల తగవుల కారణంగా శివాజీ వారిని బంధించి, ఉచిత పదవులు కట్టబెట్టి నేతాజీ పాల్కర్ అనే సర్దార్ ను అధికారిగా నియమించాడు. కృష్ణానదీ సమీపంలో టావళి అధిపతి దౌలత్ రావు మృతి చెందగా, ఆయనకు సంతానం లేకపోగా దత్తపుత్రుడైన యశ్వంతరావుకు పదవినిచ్చాడు. తన అధికారానికి ఇష్టపడని కారణాన 1656లో యుద్ధంలో యశ్వంతరావును ఓడించి శివాజీ స్వరాజ్యంలో కలుపుకున్నాడు. దీనిలో అంతర్భాగ కొండ ప్రాంతమైన 'రాయరి' కోటనే కొన్నే ళ్ళకు శివాజీ రాజధానిగా రాయగఢ్ దుర్గం ఏర్పడింది. 1956 నవంబర్ 2న బీజాపూర్ సుల్తాన్ ఆదిల్షా చనిపోగా, మొగలు సామ్రాజ్య దక్షిణ సుబేదారైన ఔరంగజేబు అనుమతిని పొంది, 1957 ఏప్రిల్ 23న స్వరాజ్యంలో కలుపు కున్నాడు. శివాజీ బీజాపూర్ ప్రాంతం నుండి కోండ్వానా కొంకణ, దండరాజపురి, భీవండి కళ్యాణి, మాహు తదితర కోటలను పోర్చుగీసు వారి నుండి చోళ ప్రాంతాన్ని జయించాడు. కటావ్, మయణి, అష్టి, ఖరాహడ్, సుపే, కొల్హాపూర్, పనాళీ గడ్, యెగావ్ తదితర కోటలను జయించాడు. ఔరంగజేబు సలహాదారులైన కారతలబ్ ఖాన్, నామదర్ ఖాన్, ఇనాయత్ ఖాన్, షహిస్త ఖాన్, భావసింహ, జస్వంత సింహ తదితరులను ఓడించాడు. అహ్మద్ నగర్ , సూరత్, జున్నర్ నగ రాలను లూటీ చేశాడు. అలా సాగిన శివాజీ తన జైత్రయాత్ర ఫలితంగా 1674 జూన్ 6న సింహాసనాన్ని అధిష్టించాడు. ఆంగ్లేయుల రాయబారి హెన్రీ ఆక్సెం డర్ శివాజీ మహారాజుకు ప్రణమిల్లి భారీగా కానుకలు సమర్పించాడు. తన రాజ్యానికి అష్టప్రధానుల పారశీక నామాలను మార్చి సంస్కృత పేర్లను శివాజీ పెట్టాడు. ప్రభుత్వ పాలన సంస్కృతంలోనే సాగాలని రాజ్య వ్యవహార కోశం తయారు చేయించాడు. యుద్ధ తంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమైన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేశాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు కాకుండా ప్రజాక్షేమం కోసమే పాటుపడ్డాడు. సుదీర్ఘంగా యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్ర స్థలాలను ధ్వంసం చేయలేదు. ఓడిపోయిన శత్రురాజ్యంలో నిస్సహాయులు, మహిళలు, పసివారికి సహాయం చేశాడు. తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా గౌరవించాడు. కేవలం ఆలయాలే కాదు, మసీదులను సైతం కట్టించాడు. శివాజీ సైన్యంలో మూడు వంతులు ముస్లిములే. వారిని కూడా ఉన్నత పదవుల్లో నియమించాడు. ముప్పై సంవత్సరాలు శివాజీ, ఆయన అనుచరులు చూపిన పరాక్రమాలు, కర్తృత్వ శక్తి, త్యాగశీలత, ధ్యేయ నిష్ఠ హిందువులలో నూతనోత్తేజం నింపాయి. యాభై ఏళ్ళ సామ్రాజ్య నిర్మాణ కృషి ఫలితంగా దేహం పూర్తిగా అలసిపోగా ఆరోగ్యం క్షీణించడంతో, 1680 ఏప్రిల్ 3న శివాజీ తుది శ్వాస విడిచాడు. భారతీయుల ఆదర్శ పురుషునిగా నిలిచాడు.

# బెట్టింగ్ యాప్‌లకు జీవితాలు బలి

ప్రస్తుతం బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసేవాళ్లపై తెలంగాణ పోలీసులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ఇంకా యాప్స్ ప్రమోషన్‌ను ఆపడం లేదు. దేశవ్యాప్తంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తూ కోట్లలో సంపాదిస్తున్నవాళ్లు వేల మంది ఉన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో సెలబ్రిటీలే కాకుండా మరికొందరు బెట్టింగ్ టిప్స్ మాటున యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. టెలిగ్రామ్‌లో బెట్టింగ్ టిప్స్ పేరుతో ఛానళ్లు ఓపెన్ చేసి, అందులో మ్యాచ్ ప్రిడక్షన్స్ చెబుతూ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ఇలా ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి చాలా మంది యువతీ యువకులు ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆటలు ఆడి తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.సరదాగా ఆడటం మొదలుపెట్టి, ఆ ఆటలకు బానిసై, పెయిడ్ గేమ్స్, బెట్టింగ్ గేమ్స్ ఆడి దాచుకున్న డబ్బులను కోల్పోయి అప్పుల ఊబిలో చిక్కుకుపోయి, అప్పులు కట్టలేక తమ ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. అప్పుల పాలైనటువంటి వారు తిరిగి కట్టలేక ఇంట్లో వాళ్లకు చెప్పలేక, తమ ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇంకొందరైతే అప్పులు తీర్చేందుకు దొంగలుగా, చైన్స్ స్నాచర్లుగా, సైబర్ నేరగాళ్లుగా మారుతున్నారు. డబ్బుల కోసం ఇంట్లో వారిని చంపడానికి కూడా వెనకాడడం లేదు. బంధాలు బంధుత్వాలను కూడా మరిచి ప్రాణాలను తీస్తున్నారు. ఈ పెయిడ్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ బారినపడి నేటి యువత తన భవిష్యత్తును నాశనం చేసుకుంటుంది. ఇందులో ఎక్కువగా 20 నుండి 35 సంవత్సరాల వయస్కులు ఎక్కువగా ఉండడం అందరినీ ఆందోళన కలిగించే విషయం. ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి వారు ఇంటర్నెట్‌లో లేదా స్మార్ట్ ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లను వెతికి అందులోని రమ్మి, ఐపిఎల్ బెట్టింగ్, ఫ్రీ మనీ ఎర్నింగ్ యాప్స్ అని ఎన్నో యాప్‌లను ఉపయోగిస్తూ ఆన్ లైన్‌లో సరదాగా మొదలుపెట్టిన ఆటలు, చివరికి వాటికి అలవాటు పడి జీవితాన్ని బలి తీసుకునే దిశగా వెళ్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా టెలిగ్రామ్‌లో క్రికెట్ అనలిస్టు పేరుతో ఒకరు, సౌత్ ఇండియా కింగ్ పేరుతో మరొకరు విపరీతంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ప్రిడక్షన్స్ ఇవ్వడం ద్వారా మీరు లాభాలు సంపాదించండంటూ తమ ఛానల్‌ను, బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ఇలా టెలిగ్రామ్, వాట్సప్‌లో గ్రూపులు ఓపెన్ చేస్తూ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్‌ను చాలా మంది ఓ వృత్తిగా ఎంచుకుంటున్నారు. కొందరికి అవి ఆన్‌లైన్ గేమ్స్ అని, క్రికెట్ బెట్టింగ్ అని తెలియకుండానే ఆ ఊబిలో చిక్కుకొని పోతున్నారు.



కరోనా సమయంలో పిల్లలకు ఆన్ లైన్ క్లాసులు జరిగేవి. అలాంటి సమయంలో పాఠశాల విద్యార్థులు మొదలుకొని కళాశాలలో చదువుకునేటువంటి యువతీ యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధి లేనివారు ఈజీగా డబ్బులు సంపాదించాలనే యావతో ఆన్ లైన్ ఆటలకు అడిక్ట్ అయ్యి, వాటిపై ఇంట్రెస్ట్ చూపి, డబ్బులు డిపాజిట్ చేసి గేమ్ ఆడితే సంపాదించవచ్చు అన్న ఆశలతో అప్పులు చేసి, అప్పుల ఊబిలో కూరుకుపోయి కష్టపడి సంపాదించిన దాన్నంతా కూడా పోగొట్టుకుంటున్నారు. బెట్టింగులను ఆర్గనైజ్ చేసే వాళ్ళు మొదట్లో కావాలనే కొంత డబ్బును యూజర్లు గెలుచుకునేలా చేస్తారు. దీంతో ఉత్సాహంగా మరింత సొమ్ము తెచ్చి గేమ్స్ ఆడుతూ బెట్టింగ్ కడుతుంటారు. డబ్బులు పోగొట్టుకున్నా మళ్లీ రాకపోతాయని ప్రయత్నిస్తూ నిండా మునిగిపోతుంటారు. కొద్ది రోజులుగా రాష్ట్రంలో చాలా మంది యూత్ ఇలాగే నష్టపోయారు. ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు వివిధ రకాల యాప్‌లు , వెబ్ సైట్‌ల ద్వారా బిజినెస్ చేస్తున్నాయి. ఇప్పుడు గూగుల్, పేటిఎం, ఫోన్ పేలో ద్వారా కూడా ఈ ఆటలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. కొన్ని సంస్థలు పెయిడ్ గేమ్స్ ద్వారా గేమర్స్‌కి మనీ ఇస్తున్నాయి. ఆన్‌లైన్ రమ్మీ వంటి గేమ్‌లకు రూ. 50 నుంచి కూడా డబ్బు పెట్టే చాన్స్ ఉంటుంది. ముందు కొంత అమౌంట్ గేమ్ ఆడే వారి అకౌంట్‌లోకి వస్తుంది. దీంతో పాటు గేమ్‌లకు రివార్డ్ ఇస్తూ ఆకర్షిస్తుంటారు. టి 20లు, వన్ డేలు, ఐపిఎల్, ఆఖరికి టెస్ట్ మ్యాచ్‌లు, ప్రో కబడ్డీ, రమ్మీ, పేకాట వీడియో గేమ్స్ ఇలా ఆన్ లైన్ మోసానికి బలవుతూ ఉన్నారు. ఇవేకాక ఆన్ లైన్ స్లాట్, బ్లాక్ జాక్, బక్కట్ పోకర్, తీన్ పట్టి, అందరు బహార్, ఆన్‌లైన్ క్యాష్‌ను ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో యాప్‌లు, ఆన్‌లైన్‌లో మోసాలు పెరిగిపోయి, మొదట్లో రూపాయల్లో ఆశపెట్టి వందల్లో లాభాలు చూపి, తర్వాత వేలల్లో ఆశపెట్టి లక్షలు దోచేస్తున్నారు. నేటి యువతీ యువకులకు పలు రకాల ఆటలపై ప్రజల్లో ఉన్న మోజును క్యాష్ చేసుకునేందుకు నకిలీ యాప్‌లను సృష్టించి, వాటి ద్వారా కూడా సులువుగా డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ బెట్టింగ్ ఆన్ లైన్ గేమ్‌ల ద్వారా, బెట్టింగ్ యాప్‌ల ద్వారా, ఇంకా కొన్ని యాప్‌ల గనుక చూస్తే ఇంకా ముందుకు వెళ్లి వారే రుణాలు ఇస్తూ మళ్లీ డబ్బులు కట్టించి అదే గేమ్‌కు బానిసగా కూడా చేస్తున్నారు.

స్మార్ట్ ఫోన్లు రాకముందు ప్రశాంతమైన జీవితం గడిపినటువంటి వారు స్మార్ట్ ఫోన్లు వచ్చిన తర్వాత జీవితాలను బలి తీసుకుంటున్నారు. ఈ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు చైనా, సౌదీ అరేబియా, అరబ్ దేశాల నుంచి ఆపరేటింగ్ చేస్తుంటారు. ఇటీవల చత్తీస్‌గఢ్ లో వెలుగు చూసిన మహాదేవ యాప్ కేసులో ఇదే విషయం తేటతెల్లమైంది. ప్రముఖులతో యాడ్స్ ఇప్పించడం అమాయకులను ముగ్గులోకి దించడం ద్వారా డబ్బులు వసూలు చేయడం, మొత్తంగా ఆటలకు బానిసలు చేయడం నిత్యకృత్యమైంది. ఇటీవల కాలంలో ఒక కలెక్టర్ దగ్గర పనిచేసేటువంటి గన్‌మెన్ సైతం అప్పుల ఊబిలో చిక్కి తన కుటుంబంతో సహా ప్రాణాలను కోల్పోయారు. ఇలా ఆన్‌లైన్ మోసాలతో దేశంలో కొన్ని వందల మంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతున్నది. ఈ దారుణాలు జరుగుతున్నటువంటి క్రమంలో స్మార్ట్‌ఫోన్ల వాడకం తగ్గించడం మేలు. ఖాళీగా ఉంటూ ఏదైనా చూస్తున్న కొద్దీ ఏవేవో ప్రకటనలు, ఆకర్షించే బొమ్మలు, ఆటలు, మన డిస్‌ప్లే మీద ఆకర్షిస్తూ ఉంటాయి. మరి అలాంటి తరుణంలో వాటి జోలికి పోకుండా వాటిని యాపులను డౌన్‌లోడ్ చేసుకోకుండా ఉంటే మంచిది. వాటి మీద టచ్ చేస్తే ఆ యాప్‌లు డౌన్‌లోడ్ అయి మీ అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులు గానీ లేదా డబ్బులు పెట్టి నష్టపోయేటువంటి పరిస్థితి గానీ వస్తుంది. దానివల్ల ఇంట్లో అనర్థాలు, ఇబ్బందులు, అప్పుల గొడవలు, మనస్పర్ధలు, ప్రశాంతత లేక ఆత్మహత్యల ఆలోచనలు వచ్చే ప్రాణాలనే బలి తీసుకునేటువంటి అవకాశం ఉంటుంది. అందుకే స్మార్ట్ ఫోన్‌లో కానీ, ఇంటర్నెట్‌లో కానీ తెలిసినటువంటి యాపులను వినియోగించడం మంచిది. తెలియని యాప్‌ల జోలికి వెళ్ళకూడదు. ముఖ్యంగా బెట్టింగ్ యాప్స్ బారిన పడి లక్షల్లో అప్పులు చేసి తీర్చలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న ఘటనలు అధికంగా జరుగుతున్న వేళ ఈ యాప్స్ ప్రమోషన్‌తో పాటు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. అలాగే వారిపై చర్యలు తీసుకొని, ఉజ్వల భవిష్యత్తు వున్న భవితను కాపాడుదామని ఆశిద్దాం.

# నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామంలో రేపటి నుండి ప్రారంభం కానున్న లట్టుపల్లి సుధామణి దేవి మరియు వారి కుటుంబ సభ్యుల సహకారంతో శంకర నేత్రాలయ వారిచే నిర్వహిస్తున్న.ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని ఉదయం 11 గంటలకు తెలంగాణ టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించనున్నారు. అనంతరం వెల్దండ మండలంచౌదర్పల్లి గ్రామానికీ చెందిన లోడిగ తిరుపతయ్య యాదవ్ కుమారుల పుట్టు పంచె మహోత్సవ%శీ% ఆమనగల్ లోని వెంకట నరసింహ ఫంక్షన్ హాల్ నందు మధ్యాహ్నం 1:30 గంటలకు హాజరు కానున్నారు.కావున ప్రింట్ % ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందుబాటులో ఉన్న అభిమానులు, శ్రేయోభి లాషులందరు పాల్గొనగలరని మనవి.

# ఉగాది పర్వదినం సందర్భంగా కేపీఎల్ క్రికెట్ పోటీలు



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పోనుగోటి రవీందర్ రావు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం కొట్ర గ్రామంలోని ఉగాది పర్వదిన సందర్భంగా పోనుగోటి రవీందర్ రావు ఆధ్వర్యంలో కేపీఎల్ 4 టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. టోర్నమెంటులో 5 మ్యాచులు లీగులాడగా ఫైనల్ కు చేరిన రెండు 11 బుల్లెట్స్ వర్సెస్ వి కింగ్స్ ఫైనల్లో తలపడ్డాయి మొదట బ్యాటింగ్ చేసిన వీ కింగ్స్10 ఓవర్లో 65 పరుగులు టార్గెట్ ఇవ్వగా 11 బుల్లెట్స టీం 7 ఓవర్లో లక్ష్యాన్ని చేదించి విజయం సాధించింది టోర్నమెంట్ నిర్వాహకులు రవీందర్ రావు గెలిచిన వారికి మొదటి బహుమతి 11 బుల్లెట్స్ టీం కెప్టెన్ బూత్కూరి సైదులు కి 10,000 రూపాయల నగదు మరియు రణరపుగా నిలిచిన వీ కింగ్స్ కెప్టెన్ జంగయ్య గారికి 5,000 రూపాయల నగదు అందజేశారు ఈ కార్యక్రమంలో, కడారి రవీందర్ యాదవ్ కొప్పు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మ లో పాల్గొన్న మండల అధ్యక్షుడు. దోకూరిప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామం మాజీ ఎం పి టి సి గార్లపాటి సరిత దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భర్త గార్లపాటి గణేష్ గుప్తాను పరామర్శించి మనోధైర్యాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ రఘు రాములు, కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి, ఎ ఎం సి డైరెక్టర్ అంజయ్య గుప్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకటరెడ్డి, కసిరెడ్డి రాజు రెడ్డి, రేణు రెడ్డి, డేవిడ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్,గణేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వెల్దండ మండల కేంద్రము లో నీ రేషన్ షాప్ నెంబర్ 4 దగ్గర స్థానిక ఎమ్మార్వో, మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ల సంజీవ్ , సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ,కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో, కిసాన్ సెల్ అద్యక్షుడు పర్వత్ రెడ్డి,కొయ్యల పుల్లయ్య, ఎండి అమీద్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, ఎండి రషీద్, బానావత్ శంకర్ నాయక్, శ్రీను, రమేష్, మారెపల్లి శ్రీను, ఆనంద్, రేవల్లి రాజు, నారాయణ,

# వివాహితపై అత్యాచారం కేసులో నిందితుల అరెస్టు

## జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండల పరిధిలోని ఉర్కొండ పేటలో వివాహితపై అత్యాచారం చేసిన నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ప్రొడ్యూస్ చేస్తున్నామని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ అన్నారు. ఈ విషయమై బుధవారం కల్వకుర్తి పట్టణంలోని డిఎస్పి కార్యాలయ ఆవరణలో విలేకరుల సమవేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పి తెలిపిన వివరాల ప్రకారం. ఉర్కొండ మండలం, ఉర్కొండ పేట గ్రామానికి చెందిన మర్పాకుల ఆంజనేయులు(25), ఎండి సాదిక్ బాబా(28), వాగుల్దాస్ మణి(21), కార్తీక్(20), మట్ట మహేష్ గౌడ్(28), హరీష్ గౌడ్(23), మట్ట ఆంజనేయులు(24) ఏడుగురు సభ్యుల ముఠా వీరు. ఉర్కొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయానికి వచ్చే భక్తులపై నిఘా ఉంచేవారు. అదే నేపథ్యంలో శనివారం ఓ వివాహిత(27) తన పిల్లలతో ఆలయానికి చేరుకున్నారు. నిందితులలో ఒకడు అదే దేవాలయంలో కాంట్రాక్టు విధులు నిర్వర్తిస్తూ వీరిని గమనించి తన అనుచర గణానికి తెలిపాడుఅనంతరం వివాహిత కాలకృత్యాలు తీర్చుకోడానికి తన బంధువుతో ఆలయానికి 150 మీటర్ల దూరానికి వెళ్లారు. అప్పటికే వారిని నలుగురు నిందితులు వెంబడించారు. మిగితా ముగ్గురు సెల్ ఫోన్ ద్వార సమాచారం ఇవ్వడంతో.. వారు ఘటన స్థలానికి చేరుకొని వివాహిత బంధువుపై దాడి చేసి. ఆమెను ఏడుగురు కలిసి సాముహిక హత్యాచారం చేశారు. అనంతరం అత్యాచారానికి గురైన వివాహిత దాహ మేస్తుందని నీళ్ళు అడగగా.ఆమె ముఖంపై మూత్రం పోశారని జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం వారి వద్ద ఉన్న బంగారు వస్తువులు, 6 వేల రూపాయలు తీసుకున్నరన్నారు. ఈ విషయం బయటకి చెప్తే మమ్మల్ని హత్య చేస్తామని వారిని బెదిరించారని ఎస్పీ అన్నారు. వారు బయటపడి దిక్కుతోచని పరిస్థితులలో



సోమవారం ఉదయం ఉర్కొండ మండల పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వర్లు, కల్వకుర్తి సీఐ నాగార్జున వెల్ద%డ సి ఐ విష్ణువర్ధన్ రెడ్డి, కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి, ఊరు కొండ ఎస్సై కృష్ణ దేవ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గ్రామంలోని 1) రేషన్ షాపు 2) రేషన్ షాపు దగ్గర లబ్ధి దారులకు సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రతి పేదవాడు కడుపునిండా, సన్న బియ్యంతో భోజనం చేయాలనే మంచి ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పేదలకు అంద జేస్తున్నారని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో. పంచాయతీ కార్యదర్శి రమేష్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షలు



**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి :** పెద్దపల్లి ప్రజలకు శుభవార్త...పెద్దపల్లి సిటీ కేబుల్ ఆఫీస్ కు ఎదురుగా లయన్స్ విజన్ సెంటర్/సవేరా ఆప్టికల్స్ లో ప్రతి గురువారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచితంగా అత్యాధునిక పరికరాలతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడును అనే డాక్టర్ అబ్దుల్ వసి ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. కంటిలో పొరలు ఉన్నవారికి ఉచిత రవాణా భోజన సౌకర్యం తో ఉచిత కంటి ఆపరేషన్ లు నిర్వహించబడును.వివరాలకు 9949405813 ను సంప్రదించాలని తెలిపారు...

# పేకాట స్థావరల పై పోలీసుల దాడులు

## పట్టుపడ్డ ఏడుగురు వ్యక్తులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని నాగర్ కర్నూల్ రోడ్ లో అఖిల్ అనే వ్యక్తి ఇంటిలో క్రాంతి అనే వ్యక్తి పేకాట ఆడిపిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు కల్వకుర్తి పోలీస్ స్టేషన్ అట్టి స్థలానికి వెళ్లి తనిఖీ చేయగా ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారు. పేకాట ఆడుతున్న వ్యక్తులు 1) అఖిల్ 2)క్రాంతి 3)సత్యం యాదవ్ 4)సంతు యాదవ్ 5)వంశీకృష్ణ 6)బురాన్ 7) ప్రశాంత్ లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుండి 66,700 నగదు మరియు ప్యాక్ పత్తాలు సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ప్యాక్ పత్తాలు. అసాంఘిక కార్యక్రమాలు ఎవరు చేసిన సహించేది లేదని అట్టి సమాచారం కల్వకుర్తి పోలీసు వారికి ఇస్తే అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు.

# పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట



మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ప్రారంభించారు. ప్రతి పేదవాడు కడుపునిండా, సన్న బియ్యంతో భోజనం చేయాలనే మంచి ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పేదలకు అంద జేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి గౌడ్,హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎముక రవి, %ంఎ% సెల్ అధ్యక్షులు మహేందర్,మాజీ వార్డు మెంబర్స్ బాల్ జంగయ్య,బాలమైసయ్య, కూన జయమ్మ, సాయమ్మ ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాప మల్లయ్య,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెరుమాల్ల శ్రీశైలం, మొక్తాల బాల్ జంగయ్య, డీలర్ రాములు, ఎముక రాము, డొక్కాజంగయ్య, రాజు, కోటేష్, ఆనంద్, యాదయ్య, చిన్న జంగయ్య, అంజయ్య, శివ లతో పాటు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జీవవైవిద్యాన్ని కాపాడాలి

## ఎచ్ సి యు భూముల విషయంలో కాంగ్రెస్ సర్కార్ పునరాలోచన చేయాలి

## తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్.

**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి) :** శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థుల పైన, విద్యార్థి సంఘాల పైన పోలీసుల లాఠీచార్జ్ హేమమైన చర్య,హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విషయంలో కల్వకుర్తిలోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో దారమోని గణేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రజాపాలన పేరుతో క్యాంపస్ లోని 400 ఎకరాల బయో డైవర్సిటీ స్థలాన్ని బుల్ డోజర్లులిజీవవైవిద్యాన్ని కాపాడాలి భూముల విషయంలో కాంగ్రెస్ సర్కార్ పునరాలోచన చేయాలి:శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థుల పైన, విద్యార్థి సంఘాల పైన పోలీసుల లాఠీచార్జ్ హేమమైన చర్య,హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విషయంలో కల్వకుర్తిలోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో దారమోని గణేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రజాపాలన పేరుతో ఎచ్ సి యు క్యాంపస్ లోని 400 ఎకరాల బయో డైవర్సిటీ స్థలాన్ని బుల్ డోజర్లు మట్టికరిపిస్తున్నాయి హైదరాబాద్ కు పశ్చిమ కంఠం అయనటువంటి కంచ గచ్చిబౌలి లోని 400 వందల ఎకరాల ప్రకృతి హరితహారాన్ని నాశనం చేసే విధంగా సీఎం రేవంత్ అరాచకానికి వొడిగట్టారు.ఇది తప్పు అని ప్రశ్నిస్తున్న విద్యార్థుల పైన విషం కక్కే విధంగా పోలీసులు చేత దాడులు చేపిస్తూ అక్రమ కేసులు బానాయిస్తూ జైల్లో వేస్తున్నారు.మా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకత్వం మరియు బి ఆర్ ఎస్వీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మీ గాంధీ భవనాన్ని మరియు మీ సీఎం నివాసాన్ని కొన్నివేల మంది విద్యార్థులతో నలమొబ్బు కమినట్టు కమేస్తం, మా నిరసన ఆవేదనల చినుకులతో నిను ముంచేస్తాం కబర్దార్ గుర్తుపెట్టుకో రేవంతరెడ్డి ఇది మా విద్యార్థుల, రైతుల, నిరుద్యోగుల, భవిష్యత్తు గురించి ఆలోచించి చేస్తున హెచ్చరిక, మీకు మీ పార్టీకి చరమగీతం రచిస్తున్న ప్రణాళిక.సీఎం రేవంత్ హైడ్రా పేరిట పేద, సామాన్య ప్రజల మీద బుల్ డోజర్లు పెట్టి వారి ఇండ్లు కూలగొట్టి, లగచర్ల లో రైతుల భూములను అక్రమంగా లాక్కొని ఇప్పుడు ఎచ్ సి యు లోని 400 వందల ఎకరాల యూనివర్సిటీ భూమి మీద అమ్మాలని అర్ధరాత్రి జేసీబీ లు పంపడం దుర్మార్గ చర్య.యూనివర్సిటీ భూముల రక్షణ కొరకు పోరాడుతున్న ఎచ్ సి యు విద్యార్థుల మీద ఆయుధాలు ఉన్నాయి అనే నెపం మోపి పోలీసులు పెట్టిన కేసులు ఎత్తి వేయాలి, దీనిని విద్యార్థుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాము అని గణేష్ తెలిపారు.ఎచ్ సి యు భూములను విద్యార్థులు ప్రజలందరం కలసి కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది అని గణేష్ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి నాయకులు యాదయ్య గౌడ్, విష్ణు ,అల్లుడు కృష్ణ, శ్రీశైలం,శేఖర్ తదితరులు పాల్గొన్నారు. మట్టి కరిపిస్తున్నాయి,హైదరాబాద్ కు పశ్చిమ కంఠం అయనటువంటి కంచ గచ్చిబౌలి లోని 400 వందల ఎకరాల ప్రకృతి హరితహారాన్ని నాశనం చేసే విధంగా సీఎం రేవంత్ అరాచకానికి వొడిగట్టారు.ఇది తప్పు అని ప్రశ్నిస్తున్న విద్యార్థుల పైన విషం కక్కే విధంగా పోలీసులు చేత దాడులు చేపిస్తూ అక్రమ కేసులు బానాయిస్తూ జైల్లో వేస్తున్నారు.మా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకత్వం మరియు బి ఆర్ ఎస్వీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మీ గాంధీ భవనాన్ని మరియు మీ సీఎం నివాసాన్ని కొన్నివేల మంది విద్యార్థులతో నలమొబ్బు కమినట్టు



కమేస్తం, మా నిరసన ఆవేదనల చినుకులతో నిను ముంచేస్తాం కబర్దార్ గుర్తుపెట్టుకో రేవంతరెడ్డి ఇది మా విద్యార్థుల, రైతుల, నిరుద్యోగుల, భవిష్యత్తు గురించి ఆలోచించి చేస్తున హెచ్చరిక, మీకు మీ పార్టీకి చరమగీతం రచిస్తున్న ప్రణాళిక.సీఎం రేవంత్ హైడ్రా పేరిట పేద, సామాన్య ప్రజల మీద బుల్ డోజర్లు పెట్టి వారి ఇండ్లు కూలగొట్టి, లగచర్ల లో రైతుల భూములను అక్రమంగా లాక్కొని ఇప్పుడు ఎచ్ సి యు లోని 400 వందల ఎకరాల యూనివర్సిటీ భూమి మీద అమ్మాలని అర్ధరాత్రి జేసీబీ లు పంపడం దుర్మార్గ చర్య.యూనివర్సిటీ భూముల రక్షణ కొరకు పోరాడుతున్న ఎచ్ సి యు విద్యార్థుల మీద ఆయుధాలు ఉన్నాయి అనే నెపం మోపి పోలీసులు పెట్టిన కేసులు ఎత్తి వేయాలి, దీనిని విద్యార్థుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాము అని గణేష్ తెలిపారు.ఎచ్ సి యు భూములను విద్యార్థులు ప్రజలందరం కలసి కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది అని గణేష్ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి నాయకులు యాదయ్య గౌడ్, విష్ణు ,అల్లుడు కృష్ణ, శ్రీశైలం,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు.

### అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు...రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**అగ్ని ధార న్యూస్ ,( రామగుండం)** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమిదని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (a )నుండి (f ) మరియు 22 (2) ( ఎ), 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నేం ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-04-2025 ఉదయం 6:00 నుండి 01-05- 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు

# ఊరుకొండ అత్యాచార బాధితురాలికి న్యాయం చేయాలి



### సిపిఎం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఊరుకొండ పేట అత్యాచారం ఘటన సభ్య సమాజం తలదించుకునేలా అత్యంత హేయమైన చర్య అది కూడా గుడిలో పనిచేసే వ్యక్తి ఇలాంటి ఘటనలకు పాల్పడితే వచ్చే భక్తులు భయ భ్రాంతులకు గురవుతారని ఇలాంటి సంఘటనలు గతంలో ఎన్నో జరిగినట్లుగా అనుకుంటున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం డిటి గారికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. బాధితురాలికి ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించడంతోపాటు ఆమె ముగ్గురు పిల్లలను చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పులిజాల పరుశురాములు చిలుక బాల్రెడ్డి కిషోర్ (సిఐటియు) భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవిపిఎస్ జిల్లా నాయకుడు చంద్రయ్య తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు రాము నాయకుడు పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

# 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి..

### పదోన్నతుల ద్వారానే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం

### పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది

### : రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారుఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎఓ శ్రీనివాస్ , ఆర్ ఐ శ్రీనివాస్, సూపరిండెంట్ లు సందీప్ ,మనోజ్ కుమార్ ,సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సియూ భూముల వేలాన్ని ఆపాలని ఖని లో సిపిఎం




**అగ్ని ధార న్యూస్,( రామగుండం)** హెచ్ సియూ భూముల వేలాన్ని ఆవేయాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని లో సిపిఎం ఆందోళనకు దిగింది.బుధవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో పార్టీ నాయకులు,కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబందించిన 400 ఎకరాల భూమిని ఇటీవలే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడానికి సిద్ధపడిందని ఆరోపించారు.ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళనలు నిర్వహిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేయడానికి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు.సుమారు 430 మందిని అరెస్టు చేసి కేసులు పెట్టడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు.బిజెపి ప్రభుత్వం నేషనల్ మొనిటైజేశన్ పైప్ లైన్ పేరుతో ప్రభుత్వ భూములు ప్రైవేటు వారికి కట్టబెడితే రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబందించిన 400 ఎకరాల భూమిని ప్రైవేటు వారికి అపచెబుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో భవిష్యత్ లో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి,రామా చారి,జిల్లా కమిటీ సభ్యులు మేదరి సారయ్య,బిక్షపతి,గణేష్,ఎస్.రవీందర్,నాయకులు తుమ్మల రాజా రెడ్డి,నెర్వట్ల నర్సయ్య,నాగమణి,లక్ష్మా రెడీ,నరహరి పాల్గొన్నారు.

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ కు సిపి సందర్శన



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను బుధవారం సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సీపీ ఎస్ఐ రమేష్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో ఉన్న మావోయిస్టు ప్రభావిత గ్రామాలు, వారి కదలికలు, అజ్ఞాతం లో ఉన్న వారి వివరాలు, ఈ ప్రాంతం లో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, సమస్యత్మక గ్రామాల, సరిహద్దు ప్రాంత వివరాలు, రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత ఎస్ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, సేవించే వారిపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ గారు స్టేషన్ అధికారులకు సూచించారు.

# ఖని లో ఘనంగా కామాక్షి దేవి,ఏకామ్రేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కామాక్షి దేవి శ్రీ మహమ్మాయిదేవి),ఏకామ్రేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.గోదావరిఖని జనగామ లోని కామాక్షి దేవి ఆలయంలో అభిషేకాలు అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు వీరాచారి ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారికి కళ్యాణం నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు.రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మానాలి ఠాకూర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ప్లీనరీ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలి

### - తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య ఆధ్వర్యంలో సమావేశం బుధవారం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఏప్రిల్ 21 2025 న సికింద్రాబాద్ సీతాఫల్ మండిలో జరిగే రాష్ట్ర కమిటీ తలపెట్టిన ప్లీనరీ సమావేశానికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమావేశానికి మంథని మండల ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మీ యొక్క సహాయ సహకారాలు అందించగలరని మండల కమిటీ నిర్ణయించడం జరిగిందనీ తెలిపారు. సమావేశానికి హాజరై మీ యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్ , డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు , కండల సమ్మయ్య,మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య,మంథని మండల మహిళ అధ్యక్షురాలు మబ్బు ఓదమ్మ, రాష్ట్ర మహిళా కార్యదర్శి ముస్కె ఈశ్వరమ్మ, రాష్ట్ర మహిళా కార్యదర్శి అక్కపాక లక్ష్మి, మంతిని సంపత్, పల్లె రాజయ్య, తాటి బుచ్చయ్య గౌడ్,ముసుకుల ప్రభాకర్ రెడ్డి, మిర్యాల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రత్మకమైనది సన్న బియ్యం పథకం

### పేదవాడి కడుపు నింపాలనదే రేవంత్ రెడ్డి లక్ష్యం

### ఇందిరమ్మ రాజ్య స్థాపనకై రేవంత్ రెడ్డి కంకణం

### వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి నాణ్యమైన సన్న రకం బియ్యాన్ని ఉచితంగా ఇవ్వడం చారిత్రాత్మకమైనది. ఇం దిరమ్మ రాజ్యం, ప్రజాపాలన ప్రభుత్వంలో నిరుపేదలు సైతం సన్న రకం బియ్యంతో నాణ్యమైన భోజనం చేయాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమతమని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఘనపూర్ మండలంలోని 3వ నెంబర్ చౌక ధర దుకాణంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి వనపర్తి జిల్లాలో సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదలకు మూడు పూటల భోజనం పెట్టాలనే ఉన్నత ఆశయంతో ప్రారంభించిన బియ్యం పంపిణీ కార్యక్రమం కాలక్రమేణ ప్రజలు దొడ్డు రకం బియ్యం తినకుండా అమ్ముకోవడంతో తిరిగి మిల్లులకు చేరి రీసైక్లింగ్ కావడం జరిగిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో శ్రీమంతులు తినే సన్న రకం బియ్యం ప్రతి పేదవాడు సైతం తినాలి అనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం కింద తెల్ల రేషన్ కార్డుల వారికి ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. దీని కొరకు కేంద్ర ప్రభుత్వం పై రూ . 5481 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం పై రూ.5173 కోట్ల భారం పడుతుందని తెలియజేశారు.

జిల్లా వ్యాప్తంగా 1,59,353 తెల్ల రేషన్ కార్డులు ఉండగా 5,22,367 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున సన్న రకం నాణ్యమైన బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మొత్తం 324 చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు 3309 మెట్రిక్ టన్నుల సన్న రకం బియ్యం అవసరం ఉంటుందనీ తెలియజేశారు. రాష్ట్రంలో ఆర్థిక స్థితిగతులు అంతగా బాగ లేకపోయినప్పటికీనీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తున్నామని తెలియజేశారు. త్వరలోనే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పెద్దమందడి మండలంలోని ఒకటవ నెంబర్ రేషన్ షాపు, వనపర్తి మున్సిపాలిటీలోని 1,9,20వ నెంబర్ జాతీయ ఉత్పత్తి పంపిణీ కేంద్రాల్లో , గోపాల్ పేట, పెబ్బేరు మండలాల్లో సైతం సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహశీల్దార్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు శాసన సభ్యుల వెంట కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజినెస్

### మార్కెట్లలో టారీఫ్‌ల అల్లకల్లోలం



దలాల్ స్ట్రీట్‌లో అమెరికా ప్రతీకార సుంకాల భయాలు అల్లకల్లోలం సృష్టించాయి. ఈ దెబ్బతో ఆర్థిక సంవత్సరం 2025-26 తొలి రోజు మంగళవారం ఒక్క పూటలోనే రూ.3.44 లక్షల కోట్ల మదుపర్ల సంపద హరించుకుపోయింది. ట్రంప్ నిర్ణయాలు ముఖ్యంగా ఐటి కంపెనీల ఆదాయాలపై ప్రతికూల ప్రభావం చూపనున్నాయనే అంచనాలు ఆ రంగం షేర్లను కుప్పకూలేలా చేశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన బిఎస్ఇ సెన్సెక్స్ తుదకు 1,390 పాయింట్లు లేదా 1.80 శాతం పతనమై 76,024కు పడిపోయింది. సెన్సెక్స్ 76,882.58 పాయింట్ల నష్టం వద్ద ప్రారంభం కాగా.. ఓ దశలో 75,912 కనిష్టాన్ని తాకింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ-50 సూచీ 353.65 పాయింట్లు లేదా 1.5 శాతం కోల్పోయి 23,166కు దిగజారింది. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.3.44 లక్షల కోట్లు ఆవిరి.. రూ.409 లక్షల కోట్లకు పడిపోయింది. మరోవైపు చమురు ధరలు భగ్గుమన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇటీవల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురు దిగుమతి ప్రధాన దేశంగా ఉండటంతో ధరల పెరుగుదల మార్కెట్లపై విశ్వాసాన్ని దెబ్బతీశాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాలను చవి చూశాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ షేర్లు అధికంగా నష్టాపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. విఐలో కేంద్రం తన వాటాను 22.6 శాతం నుంచి 49 శాతానికి పెంచకునేందుకు అంగీకరించడంతో ఆ టెలికాం కంపెనీ షేర్లు 20 శాతం మేర లాభపడ్డాయి. ఎన్ఎస్ఇలో 20.15 శాతం ఎగిసి రూ.8.17 వద్ద ముగిసింది.

### పెరిగిన 900 రకాల మందుల ధరలు



దేశంలో 900 రకాల ఔషధ ధరలు తాజాగా పెరిగాయి. వీటిలో యాంటీ బయాటిక్స్, పెయిన్ కిల్లర్స్, గుండె జబ్బులు, మధుమేహానికి సంబంధించిన అత్యవసర మందులున్నాయి. పెంచిన ధరలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చాయని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ) వెల్లడించింది. 2023తో పోల్చితే 2024లో నమోదైన టోకు ద్రవ్యోల్బణం సూచీ ఆధారంగా ఔషధ ధరలను గరిష్టంగా 1.74 శాతం పెంచినట్లు ఎన్‌పిపిఎ వెల్లడించింది. యాంటిబయాటిక్ అజిత్రోమైసిన్ 250 ఎంజి ఒక్కో టాబ్లెట్ ధర రూ.11.87, 500ఎంజి ధర రూ.23.97కు పెరిగింది. అమోక్సిసిలిన్, క్లావులానిక్ యాసిడ్ కలిగిన యాంటీబయాటిక్ డ్రై సిరప్ ధర ఒక్కో ఎంఎల్ గరిష్ఠ ధరను రూ.2.09గా నిర్ణయించారు. పెయిన్ కిల్లర్ డైక్లోఫెనార్ టాబ్లెట్ గరిష్ఠ ధర రూ.2.09కు, ఇబుప్రోఫెన్ 200ఎంజి ఒక టాబ్లెట్ ధర రూ.0.72 కాగా.. 400ఎంజి టాబ్లెట్ ధర రూ.1.22కు పెరిగింది. డయాబెటిస్‌కు వాడే డపాగ్లిఫ్లోజిన్ ప్లస్ మెట్‌ఫార్మిన్ హైడ్రోక్లోరైడ్ ప్లస్ గ్లిమెపిరైడ్ ఒక టాబ్లెట్ ధర రూ.12.74కు చేరింది.

# ఆటో పరిశ్రమకు గుడ్‌న్యూస్..
# కీలక నిర్ణయం దిశగా భారత్!

భారతదేశం- అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి కీలక నిర్ణయం తీసుకోవచ్చు. అమెరికన్ ఆటో విడిభాగాల దిగుమతిపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గించడం లేదా పూర్తిగా తొలగించడం గురించి భారత ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రస్తుతం వీటిపై 10 శాతం నుండి 15 శాతం వరకు కస్టమ్స్ సుంకం విధిస్తున్నారు. దీని సగటు రేటు 11 శాతం. అమెరికా ఆటో విడిభాగాల ధర ఎక్కువగా ఉండటం వల్ల వాటిపై సుంకాలను తొలగించినప్పటికీ, భారత మార్కెట్లో దేశీయ పరిశ్రమకు ఎటువంటి హాని జరగదని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఇటీవల భారతదేశం - అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం గురించి చర్చ జరిగింది. దీనిలో ఆటోమొబైల్స్ కంటే ఆటో విడిభాగాలపై ఎక్కువ దృష్టి పెట్టారు. ఎకనామిక్ టైమ్స్ నివేదిక, ప్రభుత్వం అధికారులు తెలిపిన ప్రకారం.. భారతదేశం అమెరికా నుండి పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకోని ఉత్పత్తులపై సుంకాలను తగ్గించే విషయాన్ని కూడా పరిశీలిస్తోంది. అమెరికాతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే లక్ష్యంతో ఈ అడుగు వేస్తున్నారు. భారతదేశం ప్రతి సంవత్సరం దాదాపు 7 బిలియన్ డాలర్ల విలువైన ఆటో విడిభాగాలను అమెరికాకు ఎగుమతి చేస్తుంది. ఇది మొత్తం ఎగుమతుల్లో మూడో వంతు. అదే సమయంలో భారతదేశం అమెరికా నుండి వి1.5 బిలియన్ల విలువైన ఆటో విడిభాగాలను దిగుమతి చేసుకుంటుంది. ఇటువంటి పరిస్థితిలో భారతదేశం దిగుమతి



సుంకాన్ని తగ్గిస్తే, అది వాణిజ్య సంబంధాలను మరింత సమతుల్యం చేయగలదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం ఆటో విడిభాగాల దిగుమతి సుంకం ప్రణాళిక ప్రభావాన్ని భారత ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ అంశంపై గత వారం న్యూఢిల్లీలో రెండు దేశాల అధికారులు సమావేశమయ్యారు. అక్కడ వాణిజ్య ఒప్పందానికి సంబంధించి మరింత వ్యూహంపై అంగీకారం కుదిరింది. దీని కింద రాబోయే వారాల్లో ఒక రౌండ్ వర్చువల్ సమావేశాలు ప్రారంభమవుతాయి. మొదటి దశను 2025 చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# గాల్లో ఎగిరే ట్యాక్సీలు వచ్చేశాయ్..
# ప్రత్యేకతలు తెలిస్తే మైండ్ బ్లాంక్

గాల్లో తేలిపోయే టెక్నాలజీ వచ్చేసింది. హాయిగా.. హుషారుగా గాల్లో చక్కర్లు కొట్టే వండర్ ఫుల్ ఫీల్‌ను సొంతం చేసుకోవాలనుకుంటే చలో చైనా అనాల్సిందే. ఇలా గాల్లో ఎగిరే ట్యాక్సీలకు చైనా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఎస్..చైనాలో పైలట్ అవసరంలేని ఫ్లయింగ్ ట్యాక్సీలను అందుబాటులోకి తెస్తున్నారు . అక్కడి సివిల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అందుకు అనుమతిని కూడా ఇచ్చేసింది . ఆకాశ వీధిలో ఎంచక్కా చక్కర్లు కొడుతోన్ ఎగిరే ట్యాక్సీల వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరలవుతుంది.మామా ..ఇట్టాంటి ట్యాక్సీలు మన దగ్గర ఎప్పటికి వస్తాయంటూ కామెంట్ల మోత కూడా మోగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ నెట్‌వర్క్ , క్వాంటమ్ కంప్యూటింగ్, వంటి వాటితో పాటు తక్కువ ఎత్తులో ఎగిరే డ్రోన్లు, బ్లింప్స్.. ఫ్లయింగ్ కార్లను ప్రమోట్ చేస్తోంది చైనా . ఈహ్యాంగ్ హెూల్డింగ్స్, హెఫీ హే రెండు ఎయిర్ లైన్ సంస్థలు ఫ్లయింగ్ ట్యాక్స్ పర్మిషన్ దక్కించుకున్నాయి. అర్బన్ ఏరియాల్లో , టూరిస్ట్ స్పాట్లలో ఫ్లయింగ్ ట్యాక్సీల సందడి అల్రెడీ మొదలైంది. స్థానికులే కాదు విదేశీయులు కూడా ఫ్లయింగ్ ట్యాక్సీలను చూసి ఫిదా అవుతున్నారు. గమ్మత్తుగా వుందని గాల్లో తేలిపోతున్నారు. గాల్లో ఎగిరే వాళ్లకు ఆనందం. ఫ్లయింగ్ ట్యాక్సీ ఆపరేటర్లకు ఆదాయమే ఆదాయం. ఆదిలోనే క్రేజ్ అదిరిపోతుంది. ఫ్లయింగ్‌ట్యాక్స్ ప్రాజెక్ట్‌తో దండిగా రాబడి పెంచుకునేలా ప్రమోషన్ పై ఫోకస్ పెట్టింది చైనా. గాల్లో ఎగిరే ఈ ఫ్లయిట్లను చూసి అబ్బురపడిన అరబ్బులు అల్రెడీ బారీగా



ఆర్డర్లు ఇచ్చారనేది టాక్.

## స్పోర్ట్స్

# రిజ్వాన్, బాబర్ విఫలం..
# పాకిస్తాన్‌ను చిత్తు చేసిన న్యూజిలాండ్

పాకిస్తాన్ క్రికెట్ జట్టు రాత మారటం లేదు. వరుస ఓటముల తో చతికిల పడ్డ పాక్.. తాజాగా న్యూజిలాండ్‌తో రెండో వన్డేలోనూ పరాజయం పాలైంది. ఫలితంగా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఆతిథ్య జట్టుకు సిరీస్ సమర్పించుకుంది. కాగా ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడేందుకు పాకిస్తాన్ జట్టు న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కొత్త కెప్టెన్ సల్మాన్ ఆఘా సారథ్యంలో టీ20 సిరీస్‌లో 4-1తో ఘోర పరాభవం చవిచూసింది. అనంతరం.. రిజ్వాన్ కెప్టెన్సీలో శనివారం తొలి వన్డే ఆడిన పాక్.. 73 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ క్రమంలో బుధవారం ఇరుజట్ల మధ్య రెండో వన్డే జరిగింది. హామిల్టన్ వేదికగా టాస్ గెలిచిన పాకిస్తాన్ తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. న్యూజిలాండ్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లలో రైస్ మరియూ 18 పరుగులకు పరిమితం కాగా.. నిక్ కెల్లీ 31 పరుగులు చేశాడు. మిగతా వాళ్లలో హెన్రీ నికోల్స్(22), ముహమ్మద్ అబ్బాస్ (41) ఫర్వాలేదనిపించగా.. మిచెల్ హే దంచికొట్టాడు.

**సెంచరీకి ఒక్క పరుగు దూరంలో**

ఈ వికెట్ కీపర్ బ్యాటర్ 78 బంతులు ఎదుర్కొని ఏడు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 99 పరుగులతో అజేయంగా నిలిచాడు. సెంచరీకి ఒక్క పరుగు దూరంలో నిలిచిపోయినప్పటికీ.. కివీస్ మెరుగైన స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. మిచెల్ ధనాధన్ ఇన్నింగ్స్ కారణంగా కివీస్ నిర్ణీత 50 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 292 పరుగులు చేసింది. పాక్ బౌలర్లలో మొహమ్మద్ వసీం జూనియర్, సూఫియాన్ ముకీమ్ రెండేసి వికెట్లు తీయగా..



ఫాహిమ్ అష్రఫ్, అకిఫ్ జావేద్, హ్యారిస్ రవూఫ్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.

**పేకమేడలా కుప్పకూలిన టాపార్డర్**

ఇక లక్ష్య ఛేదనలో పాకిస్తాన్ ఆరంభం నుంచే తడబడింది. కివీస్ పేసర్ల ధాటికి పాక్ టాపార్డర్ పేకమేడలా కుప్పకూలింది. ఓపెనర్లు అబ్దుల్లా షఫీక్ (1), ఇమామ్ ఉల్ హక్(1)తో పాటు బాబర్ ఆజం కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ (5) సింగిల్ డిజిట్ స్కోర్లకే పెవిలియన్ చేరారు. సల్మాన్ ఆఘా 9 పరుగులకే నిష్క్రమించగా.. తయ్యబ్ తాహిర్ 13 పరుగులు చేశాడు. ఇలా బ్యాటర్లంతా విఫలమైన వేళ..బౌలింగ్ ఆల్‌రౌండర్ ఫాహిమ్ అష్రఫ్ బ్యాట్‌తో చెలరేగాడు. 80 బంతుల్లో ఆరు ఫోర్లు, మూడు సిక్స్‌ల సాయంతో 73 పరుగులు సాధించాడు. అతడికి తోడుగా పేసర్ నసీం షా రాణించాడు. కేవలం 44 బంతుల్లోనే 51 పరుగులతో అలరించాడు. వీరిద్దరి అర్ధ శతకాల కారణంగా పాక్ అవమానకర నుంచి తప్పించుకుంది. 41.2 ఓవర్లలో 208 పరుగులకు ఆలౌట్ అయి.. 84 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.

**ఐదేసిన బెన్ సీర్స్**

కివీస్ బౌలర్లలో రైటార్మ్ పేసర్ బెన్ సీర్స్ ఐదు వికెట్లతో పాక్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించగా.. జేకబ్ డఫీ మూడు, నాథన్ స్మిత్, విలియం ఓరూర్కీ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. కివీస్ బ్యాటర్ మిచెల్ హేకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక ఈ విజయంతో మరో వన్డే మిగిలి ఉండగానే బ్రేస్‌వెల్ బృందం పాక్‌పై వన్డే సిరీస్ గెలుపు నమోదు చేసింది. ఇరుజట్ల మధ్య ఏప్రిల్ 5 నాటి నామమాత్రపు వన్డేతో పాక్ కివీస్ టూర్ ముగుస్తుంది. కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో రిజ్వాన్ బృందం న్యూజిలాండ్, టీమిండియా చేతుల్లో ఓడింది. బంగ్లాదేశ్‌తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో గెలుపు అన్నదే లేకుండా ఈ వన్డే టోర్నీని ముగించింది. తాజాగా న్యూజిలాండ్ పర్యటనలోనూ మరోసారి చెత్త ప్రదర్శనతో వన్డే సిరీస్ చేజార్చుకుంది.

### రాజస్థాన్ రాయల్స్‌కు గుడ్ న్యూస్

ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో తొలి రెండు మ్యాచ్‌ల్లో (సన్‌రైజర్స్, కేకేఆర్) ఓడి, ఆతర్వాతి మ్యాచ్‌లో గెలిచిన (సీఎస్‌కే) రాజస్థాన్ రాయల్స్ ఏప్రిల్ 5న ఛండీఘడ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు ఆ జట్టుకు శుభవార్త అందింది. పూర్తి ఫిట్‌నెస్ లేని కారణంగా తొలి మూడు మ్యాచ్‌ల్లో వికెట్‌కీపింగ్‌కు, కెప్టెన్సీకి దూరంగా ఉన్న సంజూ శాంసన్ పంజాబ్ మ్యాచ్‌తో వికెట్‌కీపింగ్ మరియు కెప్టెన్సీ బాధ్యతలను తిరిగి చేపట్టనున్నాడు. ఈ మేరకు శాంసన్‌కు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ నుంచి క్లియరెన్స్ వచ్చింది. చేతి వేలు ఫ్రాక్చర్ కారణంగా శాంసన్ తొలి మూడు మ్యాచ్‌ల్లో కేవలం బ్యాటింగ్‌కు మాత్రమే పరిమితమైన విషయం తెలిసిందే. బ్యాటింగ్‌కు మాత్రమే పరిమితం కావడంతో శాంసన్ కెప్టెన్సీని కూడా వదులుకుని ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగాడు. శాంసన్ గైర్హాజరీలో రియాన్ పరాగ్ రాయల్స్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. తొలి మూడు మ్యాచ్‌ల్లో కెప్టెన్సీ, వికెట్‌కీపింగ్ బాధ్యతలకు దూరంగా ఉన్న శాంసన్ బ్యాటింగ్‌లో పర్వాలేదనిపించాడు. ఎస్ఆర్‌హెచ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 37 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 66 పరుగులు చేశాడు. ఆతర్వాత కేకేఆర్‌పై 11 బంతుల్లో 2 ఫోర్ల సాయంతో 13 పరుగులు చేశాడు. చివరిగా సీఎస్‌కేతో ఆడిన మ్యాచ్‌లో 16 బంతుల్లో ఫోర్, సిక్సర్ సాయంతో 20 పరుగులు చేశాడు. కాగా, కెప్టెన్‌గా రియాన్ పరాగ్ అనుభవారాహిత్యం రాయల్స్ ఆడిన తొలి మూడు మ్యాచ్‌ల్లో కొట్టొచ్చినట్లు కనిపించింది. కీలకమైన సమయాల్లో పరాగ్ మంచి నిర్ణయాలు తీసుకోలేకపోయాడు. సీఎస్‌కేతో మ్యాచ్‌లో రాయల్స్ గెలిచింది కానీ, ఆ మ్యాచ్‌లో ఓడుంటే మాత్రం పరాగ్‌పై అందరూ దుమ్మెత్తిపోశేవారు. ఆ మ్యాచ్‌లో పరాగ్ మంచి టచ్‌లో ఉన్న జోఫ్రా ఆర్చర్‌ను కాదని చివరి ఓవర్‌ను సందీప్ శర్మకు ఇచ్చాడు (బౌలింగ్). ఆ ఓవర్‌లో సీఎస్‌కే 20 పరుగులు చేయాల్సి ఉండగా.. సందీప్ శర్మ ఎలాగోలా మేనేజ్ చేసి 13 పరుగులు మాత్రమే ఇచ్చాడు.

### ముంబైని వదిలేసిన యశస్వి జైస్వాల్..
### కొత్త జట్టుతో దేశవాళీ క్రికెట్



**ముంబై:** దేశవాళీ క్రికెట్‌లో కొత్త జట్టుతో యశస్వి జైస్వాల్ ఆడనున్నాడు. 2024-2025 సీజన్‌లో ముంబై జట్టు తరపున జైస్వాల్ ఆడిన విషయం తెలిసిందే. ఇటీవల ముగిసిన రంజీ ట్రోఫీ టోర్నీలో ముంబై తరపున జైస్వాల్ ప్రాతినిధ్యం వహించాడు. అయితే తన కెరీర్‌లో భారీ మార్పు చేసుకున్నాడతను. అండర్-19 క్రికెట్ ఆడుతున్న నాటి నుంచి ముంబై తరపున ఆడిన ఆ టీమిండియా ఓపెనర్ ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లో గోవా తరపున ఆడేందుకు డిసైడ్ అయ్యాడు. వచ్చే సీజన్ నుంచి అతను గోవా తరపున ఆడనున్నాడు. దీని కోసం అతను ముంబై క్రికెట్ అసోసియేషన్ నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. స్టేట్ క్రికెట్‌ను మార్చుకోనున్నట్లు అతను తెలిపాడు. ఇటీవల ముంబై ప్లేయర్లు అర్జున్ టెండూల్కర్, సిద్దేశ్ లాడ్‌లు.. స్వరాష్ట్రాన్ని వీడి గోవా తరపున రంజీలో ఆడిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని నుంచి తిరిగి వచ్చిన తర్వాత జైస్వాల్ దేశవాళీ క్రికెట్‌లో ముంబై తరపున రంజీలో ఆడాడు. టీమిండియా ప్లేయర్లు కచ్చితంగా దేశవాళీ టోర్నీల్లో ఆడాలని బీసీసీఐ నిబంధన పెట్టిన విషయం తెలిసిందే. దీంతో రంజీ ట్రోఫీలో జైస్వాల్‌తో పాటు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా ఆడారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున జైస్వాల్ ఆడుతున్నాడు. కానీ ఇప్పటి వరకు అతను పెద్దగా స్కోర్ చేయలేదు. మూడు మ్యాచుల్లో అతను కేవలం 34 రన్స్ మాత్రమే చేశాడు. అత్యధిక స్కోరు 29 మాత్రమే. కొత్తగా వచ్చిన పవర్‌ప్లే రూల్స్‌తో జైస్వాల్ సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గత 18 ఇన్నింగ్స్‌లో అతను 8 సార్లు మొదటి మూడు ఓవర్లలోనే ఔటయ్యాడు. 2024 సీజన్‌లో జైస్వాల్ 31 సగటుతో 435 రన్స్ స్కోర్ చేశాడు. దాంట్లో ఓ సెంచరీ, ఫిఫ్టీ ఉన్నాయి. గత రెండు సీజన్ల నుంచి జైస్వాల్ అటాకింగ్ ఆట తీరు 70 శాతం తగ్గినట్లు అంచనా వేశారు.




# హార్ట్ బ్రేకింగ్ అంటూ అనసూయ పోస్ట్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూముల వివాదం ఎంత చర్చనీయాంశంగా మారుతుందో మనం చూస్తూనే ఉన్నాం. 400 ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ ఏరియాగా డెవలప్ చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావించడంతో దీనికి వ్యతిరేఖంగా హెచ్ సి యు విద్యార్థులు గత కొన్ని రోజులుగా నిరసన గళం వినిపిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థుల అరెస్ట్ వ్యవహారం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులకి పలువురు రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు సైతం సపోర్ట్ అందిస్తున్నారు. కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ స్పందిస్తూ..ఐటీ పార్క్ కోసం 400 ఎకరాల చెట్లని ధ్వంసం చేయడం ఎందుకు .. డెవలప్ చేయాలి అంటే చెట్లు లేని భూములు చాలా ఉన్నాయి కదా అని నాగ్ అశ్విన్ ఇటీవల ప్రశ్నించారు. రేణూ దేశాయ్ కూడా చాలా ఎమోషనల్‌గా దీనిపై స్పందించింది. ఐటీ పార్కులు, ఆకాశాన్ని తాకే భవనాలు అన్నీ అవసరమే. కానీ కుదిరితే ఈ ఒక్క 400 ఎకరాలు వదిలేయండి. తెలంగాణ సిటిజన్ గా నేను వేడుకుంటున్నా. దయచేసి ఏదో విధంగా దీనిని ఆపండి సార్. ఒక తల్లిగా మాత్రమే నేను రిక్వస్ట్ చేస్తున్నా. ఆ 400 ఎకరాల్లో విధ్వంసం వద్దు అని రేణు దేశాయ్ వేడుకున్నారు. రష్మీ, ప్రకాశ్ రాజ్ ఇలా పలువురు తమ వాదనలు వినిపిస్తున్నారు. ఇప్పుడు ఇదే లిస్ట్‌లో అనసూయ కూడా చేరింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేస్తూ.. ఇది నిజంగా హార్ట్ బ్రేకింగ్ అంటూ రాసుకొచ్చింది. పచ్చని అడివి పూడ్చివేసే రోజు వచ్చింది. ఎరుపు రంగులో ఉన్న చెట్లు నేలకూలాయి అంటూ కామెంట్ పెట్టింది. ఇలా అనసూయ కూడా హెచ్‌సీయూ వివాదంపై తన సపోర్ట్ తెలియజేసింది. ఇక రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగుతూనే ఉంది. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టి బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు.



# మ్యాడ్ హీరోతో కొత్త సినిమాని ప్రకటించిన నిహారిక.. అమ్మడి ప్లానింగ్ మాములుగా లేదు..!

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల తనయ నిహారిక యాంకర్‌గా, హీరోయిన్‌గా,నిర్మాతగా టాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతుంది. హీరోయిన్‌గా నిహారిక చేసిన సినిమా ఒక్కటి హిట్ కాలేదు. దాంతో నిర్మాత అవతారం ఎత్తింది. నిహారిక నిర్మించిన కమిటీ కుర్రోళ్లు సినిమా సంచలన విజయం సాధించింది. ముందుగా హీరోయిన్ గా, తర్వాత వెబ్ సిరీస్ ల్లో నటించిందికానీ చివరకు నిర్మాతగా స్థిరపడింది. జొన్నలగడ్డ చైతన్యతో విడిపోయిన తర్వాత కొన్నాళ్లు వేదాంతం వల్లించిన నిర్మాత ఇప్పుడు కెరీర్‌లో స్థిర పడేందుకు గట్టి ప్రయత్నాలే చేస్తుంది. నిహారిక ఇటీవలే చిరంజీవి విశ్వంభర చిత్రంలోని ఓ పాటలో షూటింగ్ లో పాల్గొంది. ఈ పాటలో సాయిధరమ్ తేజ్ కూడా పాల్గొన్నారు. నటిగా మంచి మార్కులు దక్కించుకోలేకపోయిన నిహారిక నిర్మాతగా సత్తా చాటుతుంది. కొత్త డైరెక్టర్, కొత్త నటీనటులతో చిన్న సినిమాగా వచ్చిన కమిటీ కుర్రోళ్లు చిత్రం 50 కోట్ల వసూళ్లు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది.. ఇప్పుడు నిహారిక నిర్మాతగా రెండో సినిమాతో పలకరించబోతుంది. నేడు నిహారిక తన రెండు సినిమాని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో ఫుల్ ఫామ్ లో ఉన్న నటుడు సంగీత్ శోభన్ హీరోగా నటించబోతున్నాడు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాలతో పాటు ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, 3 రోజెస్.. పలు సిరీస్ లతో ఫుల్ ఫేమ్ తెచ్చుకున్న సంగీత్ ఇందులో మెయిన్ లీడ్ పోషించబోతున్నాడు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఈ ఇద్దరు గతంలో నిహారికతో కలిసి పని చేశారు. నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్సలో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగం అయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా పని చేశారు. 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'లో సంగత్ శోభన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి మానస శర్మ దర్శకురాలిగా పని చేశారు.



# వీరమల్లు సందేహాలు తీరినట్టే

పవన్ కళ్యాణ్ అభిమానులు ఓజి జపం ఎక్కువ చేస్తున్నా ముందుగా వచ్చేది హరిహర వీరమల్లునే. మే 9 విడుదల తేదీ ఇటీవలే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఖచ్చితంగా మాట మీద ఉంటుందా లేదానే అనుమానాలు జనంలో లేకపోలేదు. ఇప్పటిదాకా వచ్చిన టీజర్లు, పాటలు బాగానే ఉన్నప్పటికీ ప్యాన్ ఇండియా మూవీకి కావాల్సిన ఎగ్జైట్ మెంట్ ని ఇంకా పూర్తి స్థాయిలో సృష్టించలేకపోయాయి. చూస్తేనేమో చేతిలో పట్టుమని నలభై రోజులు కూడా లేదు. ఇలాంటి పరిస్థితిలో నిజంగా వీరమల్లు అనుకున్న టైంకే వస్తుందా రాదానే డౌట్లు రావడం సహజం. వీటికో క్లారిటీ వస్తోంది. యూనిట్ టాక్ ప్రకారం హరిహర వీరమల్లు చివరి షెడ్యూల్ ఏప్రిల్ 7 నుంచి 14 వరకు జరగనుంది. ఇందులో పవన్ కాల్ షీట్లు అవసరమయ్యే రోజులు కేవలం నాలుగు. సో పెద్ద కష్టమేమీ కాదు. ఇప్పటికే షూట్ మొత్తం దాదాపు పూర్తయ్యింది. హీరో అవసరం లేని ఎపిసోడ్లన్నీ దర్శకుడు జ్యోతి కృష్ణ చకచకా తీసేశారు. క్రిష్ డైరెక్ట్ చేసిన భాగాన్ని దీంతో కలిపి ఒక ఫైనల్ ఎడిట్ కాపీని సిద్ధం చేసే పనిలో టీమ్ బిజీగా ఉంది. విఎఫ్ఎక్స్ మీద పలు విదేశీ కంపెనీలు వర్క్ చేస్తున్నాయి. అవి కూడా కొలిక్కి వచ్చినట్టే. సెన్సార్ ని ఏప్రిల్ చివరి వారంలోగా పూర్తి చేయాలనేది నిర్మాత ఏఎం రత్నం టార్గెట్. సో ఇక ఫాన్స్ నిశ్చింతగా హరిహర వీరమల్లు ప్రమోషన్లలో భాగం కావొచ్చు. ఇది మొదటి భాగం కావడంతో సీక్వెల్ ఎప్పుడు ప్లాన్ చేయాలనే దాని మీద కూడా త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇన్ సైడ్ ఇన్ఫో అయితే పార్ట్ 2 కూడా కీలక భాగం పూర్తయ్యిందట. పవన్ కళ్యాణ్ డేట్లు ఎక్కువ అవసరం లేకుండా వీలైనంత వేగంగా తీసేలా ప్లాన్ చేస్తున్నారట.



# హీరోయిన్ శ్రీలీలకు ముఖ్యమంత్రి బహుమతి .. ఎందుకంటే?

పెళ్లి సందడి తర్వాత టాలీవుడ్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది శ్రీలీల. ఇటీవలే నితిన్ సరసన రాబిన్‌హుడ్ మూవీతో ప్రేక్షకులను పలకరించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఉగాది కానుకగా రిలీజై థియేటర్లలో సందడి చేస్తోంది. తెలుగులో స్టార్‌డమ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మకు బాలీవుడ్‌లోనూ అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమా షూటింగ్ సిక్కింలో జరుగుతోంది. ఈ సందర్భంగా మూవీ టీమ్ అంతా కలిసి ఆ రాష్ట్ర సీఎంను కలిశారు. సినిమా షూటింగ్ కోసం సిక్కింను ఎంచుకున్నందుకు ముఖ్యమంత్రి వారిని అభినందించారు. ఈ నేపథ్యంలో కార్తీక్ ఆర్యన్, శ్రీలీల, అనురాగ్ బసుకు తమ రాష్ట్ర సంప్రదాయం ప్రతిబింబించేలా బహుమతులు అందజేశారు. అంతేకాకుండా మూవీ షూటింగ్ సజావుగా సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని సీఎంఓ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ అనురాగ్ బసు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తమ మూవీని అద్భుతంగా తెరకెక్కిస్తామని వెల్లడించారు. ఇక్కడ షూటింగ్ సమయంలో ప్రజల నుంచి వస్తున్న మద్దతు, ప్రేమ పట్ల చాలా సంతోషంగా ఉందని కార్తీక్ ఆర్యన్ అన్నారు. మాకు భద్రత కల్పించినందుకు సిక్కిం పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది మా షూటింగ్ సజావుగా పూర్తి చేసేందుకు సహకరిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. సిక్కింలోని ప్రకృతి దృశ్యాలు, ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు తనను ఆకర్షించాయని హీరోయిన్ శ్రీలీల అన్నారు. ఈశాన్య రాష్ట్రానికి తన మొదటి పర్యటనను నా జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com